నవభూమి
హైదరాబాద్
28 జులై,2025 సోమవారం | పేజీలు:11
www.epaper.navabhoomi.in

# అక్రమ సరోగసీ బట్టబయలు

క్లయింట్ల నుంచి రూ.20 నుంచి రూ.30 లక్షలు వసూలు చేసి తప్పుడు రూపంలో మోసం



**హైదరాబాద్: ప్రతినిధి-నవభూమి, జూలై 27:** యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌లో అక్రమ సరోగసీ, పిల్లల అమ్మకపు రాకెట్‌ను ఛేదించామని నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను మీడియాకు ఆదివారం డీసీపీ రష్మీ పెరుమాళ్ వెల్లడించారు. ఒక జంట 2024 ఆగస్టులో సంతాన సాఫల్యం కోసం యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌ను సంప్రదించారని వెల్లడించారు. డా. నమ్రత వారికి సరోగసీ చేయించుకోవాలని సూచించారని తెలిపారు. ఆ క్లినిక్ ద్వారా సరోగసీ తల్లిని ఏర్పాటు చేస్తామని దంపతులని నమ్మించారని అన్నారు. తొమ్మిది నెలల పాటు ఆ జంట క్లినిక్‌కు డబ్బులు చెల్లించారని గుర్తు చేశారు. 2025 జూన్‌లో సరోగసీ తల్లికి విశాఖపట్నంలో అబ్బాయి పుట్టాడని, డెలివరీ ఛార్జీలు చెల్లించి బిడ్డను తీసుకెళ్లాలని దంపతులకి సమాచారం అందించారని చెప్పుకొచ్చారు. బిడ్డను డా. నమ్రత అప్పగించి, తప్పుడు జనన ధ్రువీకరణ పత్రాన్ని సృష్టించి, తప్పుడు డీఎన్‌ఏ సృష్టించారని అన్నారు. ఆ తర్వాత భార్యభర్తల వీర్యం, అండంతో బిడ్డ వారికి పుట్టినట్లుగా నమ్మించారని తెలిపారు. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ ఆ జంట నుంచి మొత్తం రూ. 35 లక్షలకు పైగా వసూలు చేసిందని వెల్లడించారు. తర్వాత, ఆ జంట డీఎన్‌ఏ పరీక్ష చేయించుకోగా, బిడ్డ డీఎన్‌ఏ వారికి అసలు సరిపోలేదని తేలిందని నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ పేర్కొన్నారు. ఆ దంపతులు సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌ని సంప్రదించగా, వారికి ఎలాంటి పత్రాలు ఇవ్వకుండా, డాక్టర్ నమత్ర కొడుకు బెదిరించారని... దీంతో వారు పోలీసులను ఆశ్రయించారని నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ తెలిపారు. డాక్టర్ నమ్రత పెద్దఎత్తున అక్రమ సరోగసీ, సంతాన సాఫల్య ట్రీట్‌మెంట్ నిర్వహిస్తున్నట్లు తమ దర్యాప్తులో తేలిందని వివరించారు. డాక్టర్ నమ్రత విజయవాడ, సికింద్రాబాద్, విశాఖపట్నం, కొండాపూర్‌లలో యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్లను నడుపుతోందని చెప్పుకొచ్చారు. డాక్టర్ నమ్రత తన క్లయింట్ల నుంచి రూ.20 నుంచి రూ.30 లక్షలు వసూలు చేసి తప్పుడు రూపంలో మోసం చేస్తోందనీ తమ దర్యాపులో తేలిందని అన్నారు. ఈ నవజాత శిశువులను సరోగసీ ద్వారా జన్మించినట్లుగా క్లయింట్లను నమ్మించి, వారు తమ సొంత పిల్లలని భావించేలా డాక్టర్ నమ్రత చేసిందని నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ వెల్లడించారు. ఈ కేసులో, అసలు బిడ్డ తల్లిదండ్రులు అసోం నివాసులని, హైదరాబాద్‌లో వారు నివసిస్తున్నారని వెల్లడించారు. విశాఖపట్నంలో డెలివరీకి డాక్టర్ నమ్రత ప్లాన్ చేశారని.. బిడ్డను తీసుకున్న తర్వాత వారికి స్వల్ప మొత్తాన్ని చెల్లించి, వారిని హైదరాబాద్‌కు పంపారని తెలిపారు. పిల్లలను అమ్మినందుకు, అసలు తల్లిదండ్రులను కూడా పట్టుకుని అరెస్టు చేశామని అన్నారు. ప్రస్తుతం సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌ని సీజ్ చేశామని.. లైసెన్స్ లేకుండా చికిత్సలు చేస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌లో భారీగా పరికరాలు లభ్యమయ్యాయని.... వాటిని సీజ్ చేశామని చెప్పుకొచ్చారు. గతంలో మహారాణిపేట టౌన్ (విశాఖపట్నం), గోపాలపురం (హైదరాబాద్), కొత్తపేట (గుంటూరు)లలో పదికి పైగా కేసులు సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌పై నమోదయ్యాయని... వైద్య, ఆరోగ్య శాఖ గతంలో ఈ క్లినిక్ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసినప్పటికీ, నిందితురాలు డాక్టర్ నమత్ర మరో సర్టిఫైడ్ డాక్టర్ డా. సూరి పేరును ఉపయోగించి నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కేసులో ముఖ్య నిందితులు ఎనిమిది మందిని అరెస్ట్ చేశామని నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ పేర్కొన్నారు.

## వెలుగు చూస్తున్న టెస్ట్ ట్యూబ్ బేబీ కేంద్రాల అక్రమాలు

- టెస్ట్ ట్యూబ్ బేబీ కేంద్రాల నిర్వాకం, సంచలన పరిణామాలు
- గోపాలపురం పోలీసుల దాడులు: ఇండియన్ స్పర్మ్ టెక్ కేంద్రం బోర్డుపై ఉక్కుపాదం
- ఏడుగురు అరెస్టు, మేనేజర్ పంకజ్ సోనీ ప్రధాన నిందితుడు



**సికింద్రాబాద్: ప్రతినిధి-నవభూమి, జూలై 27:** టెస్ట్ ట్యూబ్ బేబీ కేంద్రాల నిర్వాకం తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ కేంద్రం అక్రమాలపై ఇప్పటికే పోలీసులు కొరడా ఝుళిపించగా.. తాజాగా ఇండియన్ స్పర్మ్ టెక్‌పై గోపాలపురం పోలీసులు దాడులు నిర్వహించారు. అక్రమంగా ఐవీఎఫ్ విధానాలను అనుసరిస్తున్నారని గుర్తించి ఏడుగురిని అరెస్టు చేయడం సంచలనం రేపుతోంది. కాగా, రెజిమెంటల్ బజార్‌లోని ఇండియన్ స్పర్మ్ టెక్ మేనేజర్ పంకజ్ సోనీని ఈ కేసులో ప్రధాన నిందితుడిగా పోలీసులు చేర్చారు. ఇండియన్ స్పర్మ్ టెక్‌లో అద్దె గర్భాల కోసం అక్రమంగా వీర్యం, అండాలను సేకరిస్తున్నట్లు దాడుల్లో గుర్తించారు. గత కొంతకాలంగా ఈ కేంద్రానికి సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్‌కు సంబంధాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అనధికారికంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఈ కేంద్రాన్ని నడుపుతున్నట్లు కనిపెట్టారు. ఈ మేరకు పంకజ్, సంపత్, శ్రీను, జితేందర్, శివ, మణికంఠ, బోరోను అరెస్టు చేశారు. వీరంతా వీర్యకణాలు, అండాలను గుజరాత్, మధ్యప్రదేశ్‌లోని పలు ఐవీఎఫ్ కేంద్రాలకు తరలిస్తున్నట్లు గుర్తించారు. యువతీయువకులకు డబ్బులు ఎరగా వేసి వీర్యం, అండాలను క్లినిక్ నిర్వాహకులు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. క్లినిక్ సిబ్బంది పోర్న్ వీడియోలు చూపించి మరీ స్పెర్మ్ కలెక్ట్ చేస్తున్నట్లు సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ మేరకు క్లినిక్‌లో ఉన్న పలువురు యువకులను సైతం అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. మరోవైపు 16మంది వీర్య శాంపిల్స్‌ని ఆరోగ్య శాఖ అధికారులు సీజ్ చేశారు



## హైటెక్ సిటీలో దర్జాగా రేవ్ పార్టీ

- సర్వీస్ అపార్టుమెంటులో అర్ధనగ్న నృత్యాలు
- డ్రగ్స్, మందు, విందుతో వీకెండ్ జోష్
- ఎక్సైజ్ ఎస్టీఎఫ్ పోలీసుల దాడులు
- 9 మంది అరెస్ట్: 4 కార్లు, గంజాయి స్వాధీనం



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూలై 27:** హైటెక్ సిటీ ప్రాంతంలో రేవ్ పార్టీ నిర్వహిస్తున్న సర్వీస్ అపార్టుమెంటుపై ఎక్సైజ్ పోలీసులు దాడులు జరిపారు. యువతుల అర్ధనగ్న నృత్యాలతో డ్రగ్స్, మందు, విందుతో చిందులేస్తున్న 9 మందిని అరెస్ట్ చేశారు. వీరి వద్ద నుండి గంజాయి, కార్లు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కొండాపూర్‌లోని ఎస్‌వి నిలయం సర్వీస్ అపార్ట్‌మెంట్‌లో రేవ్ పార్టీ జరుగుతుండగా శనివారం రాత్రి ఎక్సైజ్ స్టేట్ టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ సంధ్య ఆధ్వర్యంలో పోలీసులు దాడులు చేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కొన్ని ముఠాలు, ముఖ్యంగా విజయవాడకు చెందిన పలువురు నకిలీ ఆధార్ కార్డులతో బడా బాబులను హైదరాబాద్‌కు తీసుకువచ్చి రెండు రోజుల పాటు ఈ రేవ్ పార్టీలను నిర్వహిస్తున్నట్టు తెలిసింది. పక్కా సమాచారంతో దాడులు నిర్వహించిన ఎస్టీఎఫ్ బీ-టీమ్ నిందితులను శేరిలింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు. పోలీసులు వారి వద్ద నుంచి 2 కిలోల గంజాయి, 50 గ్రాముల ఓజీ కుష్ గంజాయి, 11.57 గ్రాముల మ్యాజిక్ మష్రూమ్, 1.91 గ్రాముల చరస్ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. నాలుగు కార్లు, 11 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో డ్రగ్స్ సరఫరాదారుడైన కె.రాహుల్, నిర్వాహకులు ప్రవీణ్ కుమార్ అలియాస్ మన్నే, అశోక్ కుమార్, సమ్మెల సాయి కృష్ణ, డ్రగ్ వినియోగదారులు హిట్ జోసఫ్, తోట కుమారస్వామి, అడపా యశ్వంత్ శ్రీదత్, సమత, తేజ అనే 9 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. వీరితో పాటు మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు తెలిపారు. శేరిలింగంపల్లి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నకిలీ సర్టిఫికెట్ల దందా

**కేపీహెచ్‌బీ కాలనీ, నవభూమి, జూలై 27:** వసంతనగర్ కేంద్రంగా సాగుతున్న నకిలీ సర్టిఫికెట్ల తయారీ ముఠా గుట్టురట్టైంది. ఈ సంఘటన కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం.. ఏపీ, పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు ప్రాంతానికి చెందిన హరీశ్(32), మావూరి మహేశ్(33)లు కలిసి కేపీహెచ్‌బీ కాలనీ వసంతనగర్ కాలనీలో శ్రీవ్యాస కన్సల్టెన్సీ ప్రారంభించారు. ఈ ఇద్దరు.. విజయవాడకు చెందిన మోహన్‌తో కలిసి ఉత్తర ప్రదేశ్‌లోని వీర్ బహదూర్ సింగ్ పూర్వాంచల్ యూనివర్సిటీ పేరుతో నకిలీ బీకాం, బీటెక్ సర్టిఫికెట్లను తయారు చేసి.. అవసరమైనవారికి అమ్ముతున్నారు. కాగా.. జగద్గిరిగుట్ట పాపిరెడ్డి నగర్ కాలనీకి చెందిన పోతూర్ సాయి వెంకట హర్షిత్ బీటెక్‌లో బ్యాక్‌లాగ్ సబ్జెక్టులు ఉండగా.. శ్రీవ్యాస కన్సల్టెన్సీని సంప్రదించారు. వారు.. రూ.3 లక్షలు తీసుకుని అతనికి వీర్ బహదూర్‌సింగ్ పూర్వంచల్ విశ్వవిద్యాలయం పేరుతో 2023 సెప్టెంబర్‌లో నకిలీ సర్టిఫికెట్లు అందజేశారు.

# పోలీసుల సామాజిక బాధ్యతలో భాగంగా ఘనంగా కవి సమ్మేళనం

### సముద్రాల కిరణ్‌కు ప్రశంసా పత్రం




**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 27:** తెలుగు భాష, సాహిత్యాన్ని ప్రోత్సహించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ, జ్యోతి దినపత్రిక సంయుక్తంగా నిర్వహించిన జాతీయ తెలుగు సారస్వత పరిషత్ ఆధ్వర్యంలోని పోలీసుల సామాజిక బాధ్యత కవి సమ్మేళనం శనివారం నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి సముద్రాల కిరణ్ ను ప్రత్యేకంగా సన్మానించారు. కవితా పోటీల్లో విజేతగా నిలిచిన ఆయనకు ప్రశంసా పత్రం అందజేసి ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జ్యోతి దినపత్రిక సంపాదకుడు బి.ఎం.ఎస్, జైతెలుగు జైతెలుగు సంస్థ ప్రతినిధులు, పోలీసు శాఖ సీనియర్ అధికారులు, ప్రముఖ సాహితీవేత్తలు పాల్గొన్నారు. తెలుగు భాష విలువలను సమాజానికి చేరవేయాలనే లక్ష్యంతో తెలుగు సాహిత్యాన్ని ప్రోత్సహించే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు నిర్వాహకులు తెలిపారు. కవిత్వం సామాజిక మార్పుకు నాంది పలికే శక్తివంతమైన సాధనమని, ఇలాంటి సమ్మేళనాల ద్వారా ప్రజల్లో సాహిత్య పట్ల అవగాహన పెరుగుతుందని పలువురు పాల్గొన్న సాహితీవేత్తలు అభిప్రాయపడ్డారు

# అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి మల్లారెడ్డి





**కుత్బుల్లాపూర్ - జూలై 27:(నవభూమి ప్రతినిధి)** బోనాల పండుగ సందర్బంగా మేడ్చల్ నియోజకవర్గం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచర్ల లో పలు ఆలయలలో ఏమ్మెల్యే మాల్లారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి దర్శనం చేసుకోవడం జరిగింది.అలాగే పలు పలారం బండ్ల ఊరేగింపు కార్యక్రమలలో పాల్గొనడం జరిగింది

# కేటీఆర్ ఆరోపణలపై స్పందించిన జూబ్లీహిల్స్ పోలీసులు

**హైదరాబాద్: నవభూమి ప్రతినిధి, జూలై 27:**మాజీ మంత్రి కేటీఆర్ చేసిన ఆరోపణలపై స్పందించారు జూబ్లీహిల్స్ పోలీసులు . ఈ మేరకు జూబ్లీహిల్స్ సీఐ ఇవాళ(ఆదివారం జులై 27) మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ నేత గెల్లు శ్రీనివాస్ భార్యపై హత్యాయత్నం కేసు నమోదు చేశారని పోలీసులపై కేటీఆర్ విమర్శలు చేశారు. కేటీఆర్ ఆరోపణలపై జూబ్లీహిల్స్ సీఐ క్లారిటీ ఇచ్చారు. శ్రీనివాస్ భార్య శ్వేతపై ఎవిడెన్స్ ట్యాంపర్ కేస్ మాత్రమే నమోదు చేశానని తెలిపారు. అన్ని కేసుల్లో హైదరాబాద్ సిటీ పోలీసులు దర్యాప్తు పారదర్శకంగా జరుపుతున్నారని స్పష్టం చేశారు.

# సృష్టిలో తల్లిదండ్రులను మించిన దైవం లేదు

### ■ ఫ్రెండ్స్ సంస్థ కన్వీనర్ రామస్వామి యాదవ్



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూలై 27:** సృష్టిలో తల్లిదండ్రులను మించిన దైవం లేదని, వారిని కంటికి రెప్పలా కాపాడుకోవాలని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అన్నారు. "జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం"ను పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మియాపూర్ లోని గ్రేస్ అనాధాశ్రమంలో ఆదివారం వృద్ధులకు అల్పాహారం అందచేశారు. ఈ సందర్భంగా సంస్థ కన్వీనర్ టి.రామస్వామి యాదవ్ మాట్లాడుతూ సృష్టిలో తల్లిదండ్రులను మించిన దైవం లేదని, అనాదిగా ఈ సమాజంలో తల్లి, తండ్రి, గురువులను దైవం అని అంటారని అన్నారు. ఈ సృష్టిలో తల్లిదండ్రులను మించిన దైవం లేదని మొదటగా సమాజానికి తెలియజేసినవాడు గణాధిపతి అయిన వినాయకుడు అని పేర్కొన్నారు. తల్లిదండ్రులు నిస్వార్థపరులని, జన్మనిచ్చిన తల్లిదండ్రులను వృద్ధాప్యంలో కంటికి రెప్పలా కాపాడాల్సింది పోయి స్వార్థ చింతనతో నిర్లక్ష్యానికి గురిచేసి అనాధాశ్రమాల పాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వార్థ చింతనను విడనాడి, తల్లిదండ్రులను అక్కున చేర్చుకోవడమే కాకుండా కడదాకా వారికి సపర్యలు చేసే బాధ్యత పుత్ర పౌత్రుల మీద ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామ కృష్ణ, పాలం శ్రీను, మల్లేశ్వర రావు, బాలరాజు, కౌండిన్యశ్రీ నందూరి వెంకటేశ్వరరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కూచిపూడి నాట్యంలో ప్రపూర్ణకు అవార్డు ప్రశంసలు






**మేడ్చల్ జూలై 27: (నవభూమి ప్రతినిధి)** కూచిపూడి నాట్యంలో అత్యంత ప్రతిభాపాటవాలు ప్రదర్శించిన కూచిపూడి నాట్య కళాకారిణి మోక్షదృతి నాట్య ప్రపూర్ణ ఆవార్డు గెలుచుకుని ప్రశంసలు అందుకుంది. ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఎన్ ఎఫ్ సీ నగర్ కు చెందిన మోక్షధృతి నగరంలోని భారత్ వికాష్ పరిషత్ హాలులో ఆదివారం సూర్యచంద్ర కల్చరల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నాట్య రవళి ఆవార్డు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మోక్షధృతి కూచిపూడి నాట్యంలో ఆత్యంత ప్రతిభాపాటవాలు ప్రదర్శించి చూపరుల ప్రశంసలు అందుకుంది. ఆమే ప్రదర్శనకు ముగ్ధులైన నిర్వాహకులు నాట్య ప్రపూర్ణ ఆవార్డును ప్రకటించి అందజేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర కల్చరల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు మోహన చంద్ర, డాక్టర్ రేణుక చేతుల మీదుగా అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కూచిపూడి నాట్యంలో అన్ని మెళకువలు పాటించి అద్భుతంగా నాట్య ప్రదర్శన చేసినట్లు పేర్కొన్నారు. నాట్యంలో ఆత్యంతప్రతిభాపాటవాలు ప్రదర్శించేవారికి ప్రాధాన్యతనిచ్చి తమ సంస్థ ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. మోక్షధృతి భవిష్యత్ లో ఉన్నతమైన స్థానాలకు చేరుకుంటుందని పేర్కొన్నారు. మోక్షధృతి నాట్య గురువు ఝాన్సీరామ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో గోపు రమణారెడ్డి, శ్రీనివాస్ శర్మ, ప్రవర్షి శంకర్, నాట్య కళాకారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పిజెఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు కర్క నాగరాజ్ 'బ్రాండ్ ఆఫ్ ఇండియా 2025' అవార్డుతో సత్కారం






**కంటోన్మెంట్ ,నవభూమి ప్రతినిధి, జూలై 27:** హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్‌లోని దస్‌పల్లా హెూటల్‌లో జరిగిన ఒక గొప్ప కార్యక్రమంలో, పి.జె.ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం (ఎ.ఐ.వై.యస్.) గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కర్కనాగరాజ్ ను ప్రతిష్టాత్మకమైన "బ్రాండ్ ఆఫ్ ఇండియా 2025" అవార్డుతో సత్కరించారు. తెలంగాణ నుండి గర్వించదగ్గ ప్రతినిధిగా ఆయన ఉన్నారు. కూకట్పల్లి నియోజకవర్గం, మూసాపేట్ ప్రాంతానికి చెందిన కర్కనాగరాజుకు సామాజిక సేవా రంగంలో ఆదర్శప్రాయమైన కృషికి అనెలిప్ గ్రూప్ ఈ విశిష్ట గుర్తింపును ప్రదానం చేసింది. ప్రముఖ ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు మరియు మీడియా సిబ్బంది సమక్షంలో అనెలిప్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ జాకీర్ హుస్సేన్, సిద్ధన్న కోలా శివకుమార్ స్వామి మహారాజ్ ప్రఖ్యాత విద్యావేత్త మల్లా రామునాయుడు చేతుల మీదుగా కర్క నాగరాజు ఈ అవార్డును అందుకున్నారు. భారతదేశం అంతటా వివిధ నగరాల నుండి వివిధ రంగాలలో గణనీయమైన ప్రభావాన్ని చూపిన 60 మంది అత్యుత్తమ వ్యక్తులలో కర్కనాగరాజ్ ఎంపికయ్యారు. ఈ గౌరవం సామాజిక సంక్షేమం పట్ల, అణగారిన వర్గాల అభ్యున్నతి పట్ల, అట్టడుగు వర్గాల అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆయన అవిశ్రాంత నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది. కర్కనాగరాజ్ మాట్లాడుతూ ఈ గుర్తింపుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు సమానమైన మరియు సమ్మిళిత సమాజాన్ని నిర్మించడానికి కృషి చేస్తూనే ఉండాలనే తన నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఈ అవార్డు కేవలం వ్యక్తిగత విజయం కాదు, నాతో పాటు ఈ ప్రయాణంలో నడిచిన చాలా మంది వ్యక్తుల ప్రతిబింబం -నా సహెూద్యోగులు, మార్గదర్శకులు, స్నేహితులు శ్రేయోభిలాషులు. ప్రతి ఒక్కరూ నా అభివృద్ధికి తమదైన రీతిలో దోహదపడ్డారు మరియు నేను నేర్చుకోవడానికి మరియు సేవ చేయడానికి లభించిన ప్రతి అవకాశానికి నేను కృతజ్ఞుడను. కష్టపడటం, నిజాయితీ ఒకరి విలువలకు కట్టుబడి ఉండటం విజయాన్ని నిజంగా నిర్వచించేవని నేను ఎల్లప్పుడూ నమ్ముతాను. ఈ క్షణం పట్టుదల ఎప్పుడూ గుర్తించబడదని నాకు గుర్తు చేస్తుంది ఇది నన్ను మంచి కోసం ప్రయత్నిస్తూనే ఉండటానికి ప్రేరేపిస్తుంది. ఈ గౌరవానికి మరోసారి మీ అందరికీ ధన్యవాదాలు. నేను దీనిని చాలా గౌరవంగా కృతజ్ఞతతో నిండిన హృదయంతో అంగీకరిస్తున్నానని నాగరాజు తెలిపారు

# వర్షాకాలంలో వరద పరిస్థితులు, అప్రమత్తత

■ అప్రమత్తత, ప్రజలకు అందించాల్సిన సహాయక చర్యలు, సంక్షేమ పథకాలు, ఇతర అత్యవసర సదుపాయాల కల్పనపై ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల అధికారులతో సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 27:** సమావేశంలో ఖమ్మం జిల్లా ఇన్చార్జి మంత్రి వాకాటి శ్రీహరి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల్లోకి ఫారెస్ట్, పోలీసు అధికారులు వెళ్లొద్దు మహిళా సంఘాలతో జిల్లాల్లో చేప పిల్లల పెంపకం యూరియా కొరత లేదు పదేళ్లుగా వన మహోత్సవంలో నాటిన మొక్కల వివరాలు సమర్పించండి ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టం కింద పంటలు సాగు చేసుకుంటున్న రైతుల వద్దకు పోలీసు ,ఫారెస్ట్ అధికారులు వెళ్లడానికి వీలులేదు, ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టం కింద సాగు చేసుకుంటున్న రైతులకు ఇందిరా సౌర గిరి జలవికాసం ద్వారా సోలార్ పంపుసెట్లు, స్ప్రింక్లర్లు, డ్రిప్పు, ఉద్యాన పంటలు ఉచితంగా అందజేస్తాం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మూడేళ్లలో ఈ పథకం కింద 12,600 కోట్లు ఖర్చు చేయనున్నము అని తెలిపారు. ఎమ్మెల్యేలు ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రోడ్లకు ప్రతిపాదనలు ఇవ్వడం ఆలస్యం అన్ని రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం 20 వేల కోట్లతో ప్రణాళిక సిద్ధం చేసింది అన్నారు.యూరియా కొరత లేదు, ఎవరు ఆందోళన చెందాల్సిన పనిలేదు, డిమాండ్ కు తగిన విధంగా యూరియా సరఫరా గురించి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టిందని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ కార్యక్రమాల పైన రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా దృష్టి పెట్టిందని అధికారులకు డిప్యూటీ సీఎం వివరించారు. సన్న బియ్యం అన్ని కుటుంబాలకు అందిస్తుందని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో 85% మందికి కరెంట్ బిల్లు కట్టే పని లేకుండా పోయిందని తెలిపారు. ఆరోగ్యశ్రీ పరిమితిని పది లక్షల వరకు పెంచాం కార్డు విషయంలో ఎవరికైనా ఇబ్బంది ఉంటే కలెక్టర్లను సంప్రదించవచ్చని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లో భాగంగా ఇప్పటివరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు రాష్ట్ర మహిళలు కొనసాగించాలని, ఈ ప్రయాణానికి సంబంధించిన 6,880 కోట్ల రూపాయలను మహిళల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని వివరించారు. ఇందిరమ్మ ఇల్లు భారతదేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగిన పథకం అని డిప్యూటీ సీఎం తెలిపారు. ఐదు లక్షల వ్యయంతో ఒక్కో నియోజకవర్గంలో 3500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా మొదటి దశలో 6.50 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతుందని, ఎందుకుగాను 22,500 కోట్లు ఖర్చు చేయనున్నట్టు తెలిపారు. ఇల్లు నిర్మించుకోవడమే ఆలస్యం వారం వారం డబ్బులు చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని తెలిపారు. ఇద్దరమ్మాయిలకు ముగ్గులు పోయడం కార్యక్రమాన్ని ఎమ్మెల్యేలు ఉత్సవంలో, పండుగల నిర్వహించాలని డిప్యూటీ సీఎం సూచించారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా చేప పిల్లల పెంపకానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 89 కోట్ల చేప పిల్లలను ప్రభుత్వం చెరువుల్లోకి వదులుతుంది, వీటిని ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేస్తున్నాం ఎందుకు బదులుగా అన్ని జిల్లాల్లో స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా చేప పిల్లల పెంపకం చేపడితే వారికి ఉపాధి లభిస్తుందని, పెద్ద వ్యాపారం సృష్టించబడుతుందని ఈ మేరకు కలెక్టర్లు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లా ఇంచార్జి మంత్రిగా వాకిటి శ్రీహరిని సాదరంగా ఆహ్వానిస్తున్నాము. స్థానిక సంస్థలు ప్రజాప్రతినిధిగా జీవితం మొదలుపెట్టిన శ్రీహరి అనుభవం.. ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందనీ డిప్యూటీ సీఎం తెలిపారు. గోదావరి వరదలు ఇప్పటి వరకు సాధారణ స్థితిలో ఉన్నాయి. ఇప్పటివరకూ ఒక్క ప్రమాద హెచ్చరిక జారీ చేయలేదు. వరద సహాయ చర్యలను అధికారులు విస్తృతంగా చేపట్టాలని , లైఫ్ జాకెట్స్ అందుబాటులో ఉంచుకోవాలీ అని డిప్యూటీ సీఎం సూచించారు. వర్షాకాలం పూర్తయ్యేవరకు కంట్రోల్ రూమ్ అందుబాటులో ఉండాలనీ అధికారులను ఆదేశించారు. వన మహోత్సవంలో భాగంగా ప్రజలకు ఉపయోగ పడే మొక్కలను అందించాలి. వాటివల్ల అందరికీ ఉపయోగం ఉంటుంది అన్నారు. గత పదేళ్లుగా ఎన్ని మొక్కలు పెట్టారు.. వాటికి అయిన ఖర్చు ఎంత.. వాటిలో ఎన్ని మొక్కలు బతికాయి.. మొత్తం వివరాలు అందించాలనీ డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. ఒక మేజర్ పంచాయితీ లో గత పదేళ్లుగా మీరు వేసిన మొక్కలు ఎన్ని.. పెట్టిన ఖర్చు ఎంత.. బతికిన మొక్కలు ఎన్ని.. మొక్కలు బతకడానికి తీసుకోవాల్సిన చర్యలు ఏమిటి.. పైలెట్ ప్రాజెక్ట్ కింద పూర్తిగా స్టడీ చేసి వివరాలు అందించాలనీ సూచించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు 25 ఎకరాల్లో నిర్మించాలి. ఇంటిగ్రేటెడ్ పాఠశాలలన్నీ రోల్ మోడల్ గానే ఉండాలి అన్నారు. సంక్షేమ, గురుకుల విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి, క్వాలిటీ విషయంలో ఎక్కడ కాంప్రమైస్ కావద్దు. వర్షా కాలం కాబట్టి విద్యార్థులకు నిరంతరం వైద్య పరీక్షలు నిర్వహించానీ సంబంధిత అధికారులను ఆదేశించారు.

## ఎంపీ వద్దిరాజు మిత్రుడు విజయ్ సతీమణి స్వర్గీయ వినయలతకు నివాళులు







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 27:** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మిత్రుడు కొండమీది విజయ్ సతీమణి, తహశీల్దార్ వినయలత మృతి చెందగా,ఆమె దశదిన కర్మకాండ ఆదివారం జరిగింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యాప్రాల్ డీవైఆర్ ఫంక్షన్ హాలులో జరిగిన ఈ కార్యానికి ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు మర్రి రంగారావు,ఊసా రఘు తదితరులతో కలిసి వినయలత చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించారు.స్వర్గీయ వినయలత భర్త విజయ్, కూతురు తో కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి పర్యటన

### బాచుపల్లిలోని పోచమ్మ తల్లి బోనాల వేడుకల్లో పాల్గొన్న మహేందర్ రెడ్డి





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 27:** డిసిసి అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి తదితరులతో కలిసి పోచమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మహేందర్ రెడ్డి. భక్తులకు బోనాల శుభాకాంక్షలు తెలిపి, పోచమ్మ తల్లి కృపా కటాక్షాలతో అందరూ సుఖ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించిన మహేందర్ రెడ్డి. కొలను కృష్ణారెడ్డి, కొలను బాల్రెడ్డి తదితరులు ఆయనతో ఉన్నారు.

## దగ్గుల మహితా రెడ్డి అన్నప్రాసన వేడుక

**తల్లాడ, నవభూమిజూలై 27:** తల్లాడ పట్టణ వాస్తవ్యులు దగ్గుల ఉమేష్ రెడ్డి సింధు ల కుమార్తె దగ్గుల మహితా రెడ్డికి అన్న ప్రశ్న వేడుక తల్లాడ లో వారి స్వగృహం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, మరియు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, హాజరై చిన్నారిని దీవించారు ఈ కార్యక్రమంలో విలేకరులు పాల్గొనడం జరిగింది.

## రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటా హెల్త్ క్యాంపులు నిర్వహించాలి: యుఎస్ఎఫ్

**కుత్బుల్లాపూర్ - జూలై 27:(నవభూమి ప్రతినిధి)-** రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికి హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు ఎం చంద్రకాంత్ ఒక పత్రిక ప్రకటన ద్వారా ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు కల్పించాలని. ప్రతి ఇంటి చుట్టుపక్కల జిహెచ్ఎంసి అధికారులు బీజింగ్ పౌడర్ చల్లాలని ఎక్కడ కూడా అపరిశుభ్రంగా ఉండకుండా చూడాల్సిన బాధ్యత జిహెచ్ఎంసి అధికారాలపై ఉందని. అదేవిధంగా ప్రజలు దోమల బారిన పడి అనారోగ్యాలకు గురికాకుండా ఇంటింటికి దోమలను నివారించే విధంగా ప్రత్యేకమైన కిట్లను కూడా రూపొందించి ప్రజలకు ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు



అదేవిధంగా ఎక్కడ రోడ్లు మీద గుంతలు ఉన్నా కూడా వాటిని వెంటనే పూడ్చి వేసి ఎక్కడ కూడా నీరు నిల్వకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజల కూడా జిహెచ్ఎంసి అధికారులకు సహకరించాలని ఎక్కడ కూడా అపరిశు భ్రంగా ఉన్నా కూడా వెంటనే వారికి తెలియజేయాలని అన్నారు. ప్రజల కూడా ఎక్కడపడితే అక్కడ చెత్త వెయ్యకుండా ప్రతి ఇంటి ఇంటికి చెత్త బుట్టాలు అందించాలని ప్రజల ఆరోగ్య విషయంలో రాష్ట్ర ప్రభుత్వం టీవీ లో ధర తగిన సూచనలు సలహాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకి ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు.

## తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర కార్యాలయానికి బకాయిలు చెల్లించకపోవడంతో హౌసింగ్ బోర్డు అధికారులు విద్యుత్ కలెక్షన్లు కట్




**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 27:** అది తోపాటుగా నీళ్ల చార్జీలు కరెంటు బకాయిలు కలిపి మొత్తం 2 లక్షల 6 వేల రూపాయలు ఉన్నట్లు హౌసింగ్ బోర్డ్ అధికారం తెలిపారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘానికి చదరపు అడుగుకు ఒక రూపాయి చొప్పున 3000 చదరపు అడుగులను కేటాయించారు అయితే నాలుగో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం 2024 జనవరి నుంచి హౌసింగ్ బోర్డు కు ఇలాంటి చెల్లించలేదు ఇటీవల ఉద్యోగ సంఘాలకు కేటాయించిన భవనాల అధ్యదరణ కూడా పెంచారు ఒక చదరపు అడుగుకు ఐదు రూపాయలు చొప్పున ధరను సవరించారు. ఈ నేపథ్యంలో హౌసింగ్ బోర్డ్ ఎండి మొండి బకాయిలపై దృష్టిని సారించారు. సకాలంలో అద్దెను చెల్లించని వారినీ గుర్తించే పనిలో పడ్డారు. ఇందులో భాగంగానే తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘానికి కరెంటును కట్ చేశారు. ఏళ్లకు ఏళ్ళు మధ్యలో చెల్లించని వారిని భవనాలను తమ ఆధీనంలో తీసుకునే ప్రయత్నంలో అధికారులు ఉన్నారు

## తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారులకు పింఛన్ రావడం లేదు




**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 27:** తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల ఫించన్లు గత 2022, 2023 ,2024 నుండి కేంద్ర కల్చరల్ శాఖా ద్వారా రావాల్సిన రావటం లేదని, సమాచార సమన్వయ లోపం వల్ల వేలాది కళా కారులు అయోమయంలో ఉండి ఏమి చేయాలో తెలియక రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పట్టించు కోకుండా ఉండటం వలన ఆర్థిక సమస్యలు ఎదు ర్కొం టున్నారు. సంబంధించిన అధికారు లు సానుకూలంగా స్పందించరు. కళాకారులకు ఆందాలిసిన ఫించన్లు ఏందుకు జాప్యం అవు తుందో అనే విషయాలపై విచారణ జరిపి త్వర లోనే సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు

## శంకర్పల్లి మండల కేంద్రంలో ప్రాణ ఆస్పత్రిని ప్రారంభించిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 27:** జ్యోతి వెలిగించి, రిబ్బన్ కట్ చేసి ఆసుపత్రిని ప్రారంభించిన మహేందర్ రెడ్డి పాల్గొన్న గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధర్మన్న గారి వెంకటరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాజు, ఆస్పత్రి చైర్మన్ విజయ్ బిజుగాం తదితరులు ఆయనతో ఉన్నారు. వైద్యులు కనిపించే భగవంతునితో సమానం. ఆరోగ్య తెలంగాణ సాధన కోసం ప్రజల ప్రాణాలను కాపాడుతూ మంచి వైద్యం అందించాలి : మహేందర్ రెడ్డి





# ప్రజా సమస్యలపై త్వరలోనే స్పందిస్తా

- ఆదరించి అభిమానించిన అందరికీ ధన్యవాదాలు
- మాజీ నక్సలైట్ కేంద్ర కమిటీ సభ్యులు సంజీవ్







**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, జూలై 27:** ప్రజా సమస్యల పైన త్వరలోనే స్పందిస్తానని మాజీ నక్సలైట్ కేంద్ర కమిటీ సభ్యులు గాయకులు మాల సంజీవ్ స్పష్టం చేశారు. ఆదివారం యాప్రాల్ లో జరిగిన జ్ఞానమాల కార్యక్రమంలో అను పాల్గొన్నారు. గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి జీవి సూర్య కిరణ్ స్థానికులతో కలిసి విశ్వరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి తన సతీమణితో కలిసి పూలమాలవేసి నివాళు లర్పించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ 50 సంవత్సరాల క్రితం యాప్రాల్ గ్రామం వదిలి వెళ్లానని గుర్తు చేశారు . అనారోగ్యం కారణంగా తిరిగి జనజీవన స్రవంతులకు వచ్చునని త్వరలోనే ప్రజా సమస్యల పైన స్పందిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా యాప్రాల్ అంబేద్కర్ విగ్రహం వద్దకు అభిమానులు స్నేహితులు క్లాస్ మెంట్లు లు సాదరంగా పలకరించి ఆలింగనం చేసుకొని అభిమానం పంచుకున్నారు. కార్యక్రమంలో యాప్రాల్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని సంజీవ్ దంపతులను సన్మానించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల అనంతరం అంబేద్కర్ భవన్లోకి సభ్యులు తీసుకెళ్లి వారు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు.

**ఏకలవ్య విగ్రహానికి పూలమాల**

యాప్రాల్ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన ఏకలవ్య విగ్రహానికి కూడా సంజీవ్ కమిటీ సభ్యులతో కలిసి పూలమాల వేశారు .

**లోతుకుంటలో 125 వ వారం జ్ఞానమాల**

కంటోన్మెంట్ అల్వాల్ సరిహద్దులోని లోతుకుంటలో 125 వ వారు జ్ఞానమాల నిర్వహించారు కార్యక్రమంలో సినియర్ అంబేద్కరిస్టు కమర్షియల్ ట్యాక్స్ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెల్ల సుధాకర్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు . కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లోతుకుంట జ్ఞానమాల కమిటీ సభ్యులు అస శ్రీరాములు, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్ పాల్గొన్నారు.

**కౌకూర్‌లో 79 వ వారం జ్ఞానమాల**

ఆదివారం 133 డివిజన్ కౌకూర్ గ్రామంలో జై భీమ్ సేన ఫైట్ ఫర్ రైట్స్ వారి ఆధ్వర్యంలో 79 వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మహిళా అంబేద్కర్ వాదులు శ్రీమతి జక్కుల భాగ్యమ్మ. డీ జేఅమ్మ. కే పద్మిని. బి కోమల. బీ మాల. లతా మాన్. మొదలగువారు మహనీయులకు మూలంకరణ చేయగా ఈ మధ్య సిఐ గా పదవి విరమణ పొందిన కె రామ్ చందర్ . (జేబీఎస్) సలహాదారులు డి ఎం శ్యామ్ రావు. పేరుపల్లి రాజేష్. పేరుపల్లి సత్యనారాయణ.వీ కృష్ణ.దళిత రత్న పోతరాజు శ్రీనివాస్. (జిపిఎస్) ఉపాధ్యక్షులు గుమ్మడి బాల్ నరసింహ. కోశాధికారి మేకలు రమేష్. డి ఎల్ సర్వేస్. ఆర్ విరణ్ కుమార్. తుమ్మల నర్సింగరావు. మొదలగు వారు పాల్గొని. మహనీయులు దళిత సమాజానికి చేసిన సేవలను. ముందు తరాలకు తెలియ పరిచే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని గుర్తు చేస్తూ. జై భీమ్ నినాదాలతో మహనీయులకు ఘనంగా నివాళులు అర్పించారు.









# కాలనీ సమస్యలపై కార్పొరేటర్ రాజాదేవికి వినతిపత్రం

- వివేకానంద నగర్‌లో కమల ప్రసన్న నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ స్పందన





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 27:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్‌లోని కమల ప్రసన్న నగర్ కాలనీ నివాసితులు కాలనీలో తలెత్తుతున్న సమస్యలపై శనివారం స్పందించారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శేఖర్ నేతృత్వంలో సభ్యులు డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవిని కలిసి వినతిపత్రం సమర్పించారు. కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు వంటి పలు సమస్యలు నెలకొన్నట్లు తెలిపారు. వీటిని పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రోజాదేవి స్పందిస్తూ...ప్రజలు పేర్కొన్న సమస్యలను పరిశీలించి, వీలైనంత త్వరలో పరిష్కరించే చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు

## ఉపాధ్యాయులకు బదిలీలు ప్రమోషన్ ప్రకటన హర్షణీయం: సయ్యద్ ఫసి హుస్సేన్



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 27:** కొన్ని రోజులుగా వర్షాలు పడుతున్నాయి ప్రభుత్వ పాఠశాలలో ప్రవేట్ పాఠశాల పిల్లలు విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు ఆలోచించి విద్యార్థులకు సెలవులు ప్రకటించాలని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి సయ్యద్ ఫసి హుస్సేన్ కోరారు వర్షాల మూలంగా విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు బదిలీలు ప్రమోషన్ చెప్పటం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు చాలా కాలంగా బదులు విషయం పెండింగ్లో ఉందని ఆయన తెలిపారు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు చెప్పారు

## పోచమ్మ తల్లిని దర్శించుకున్న రజిత పరమేశ్వర్ రెడ్డి దంపతులు, ఆలయ కమిటీతో కలిసి పూజలు



**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి దంపతులు బోనాలను పురస్కరించుకొని పోచమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఉప్పల్ నల్ల చెరువు సమీపంలోని పోచమ్మ, నల్ల పోచమ్మ దేవాలయాలలో ఆలయ కమిటీ ప్రతి నిధులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఇప్పటికే రజితపరమేశ్వర్ రెడ్డి ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తుగా అన్ని రకాల ఏర్పాట్లను చేయించిన విషయం తెలిసిందే

## టిఫిన్ టైమ్‌ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే



**ఉప్పల్ -నవభూమి:** డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని కమల నగర లో నూతనంగా ఏర్పాటు చేసిన టిఫిన్ టైమ్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు, వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పావని మహిపాల్ రెడ్డి,రాఘవ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి, కుమార స్వామి,వంజరి ప్రవీణ్,రాజు,హొటల్ నిర్వహకులు పాల్గొన్నారు

## నేడు, రేపు హైదరాబాద్‌లో 'ప్రత్యేక బహిరంగ విచారణ' చేపట్టనున్న ఎన్‌హెచ్ఆర్‌సి

- 109 మానవ హక్కుల ఉల్లంఘన కేసుల విచారణ
- రాష్ట్రంలోని మానవ హక్కుల కార్యకర్తలు, ప్రతినిధులు, సీనియర్ అధికారులతో సమావేశం కానున్న కమిషన్
- మానవ హక్కుల ఉల్లంఘన కేసులు విచారణ

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 27 :** జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) జూలై 28, 29 తేదీల్లో తెలంగాణకు చెందిన 109 మానవ హక్కుల ఉల్లంఘన కేసులను విచారించేందుకు హైదరాబాద్‌లో రెండు రోజులు పాటు ప్రత్యేక బహిరంగ విచారణ చేపట్టనుంది. ఎన్‌హెచ్‌ఆర్‌సీ చైర్‌పర్సన్ జస్టిస్ శ్రీ వి. రామసుబ్రమణియన్, సభ్యులు జస్టిస్ (డాక్టర్) విద్యుత్ రంజన్ సారంగి, శ్రీమతి విజయ భారతి సయాని రేపు, సోమవారం ఉదయం 10 గంటల నుంచి జూబ్లీహిల్స్‌లోని మర్రి చెన్నా రెడ్డి మానవ వనరుల కేంద్రంలో ఫిర్యాదుదారులు, సంబంధిత రాష్ట్ర అధికారుల సమక్షంలో కేసులను విచారించనున్నారు. ఎన్‌హెచ్‌ఆర్‌సీ ప్రధాన కార్యదర్శి శ్రీ భరత్ లాల్, డైరెక్టర్ జనరల్(దర్యాప్తు) శ్రీ ఆర్ పి మీనా, రిజిస్ట్రార్ (లా), శ్రీ జోగిందర్ సింగ్, ఇతర సీనియర్ అధికారులు కూడా దీనికి హాజరుకానున్నారు. విచారణ సందర్భంగా చేపట్టనున్న కేసుల్లో పోలీసుల అధికార దుర్వినియోగం, ప్రభుత్వం ఇచ్చే వివిధ సామాజిక సంక్షేమ పథకాల కింద ప్రయోజనాలను తిరస్కరించడం, జైళ్లలో అక్రమాలు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన మానవ హక్కులను పరిరక్షించడంలో నిర్లక్ష్యం.. రాష్ట్రవ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల హక్కులు.. ముఖ్యంగా గర్భిణులు, పాలిచ్చే తల్లులు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలు, అక్రమ రవాణా వంటివి ఉన్నాయి. జూలై 29న రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ అధికారులతో ఎన్‌హెచ్‌ఆర్‌సీ సమావేశం కానుంది. మానవ హక్కులకు సంబంధించిన వివిధ సమస్యలు, మానవ హక్కుల ఉల్లంఘన బాధితులకు త్వరితంగా న్యాయం అందించానికి ఉన్న ప్రాముఖ్యతపై వారికి అవగాహన కల్పించనుంది. సమాజంలోని వివిధ వర్గాల సంక్షేమం ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఇచ్చిన వివిధ సలహాలపై రాష్ట్ర ప్రభుత్వం, దాని అనుబంధ సంస్థలు తీసుకున్న క్రియాశీల చర్యలను కూడా కమిషన్ సమీక్షించనుంది. మధ్యాహ్నం 2 గంటలకు రాష్ట్రంలోని మానవ హక్కుల సమస్యల గురించి తెలుసుకునేందుకు పౌర సమాజ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, మానవ హక్కుల పరిరక్షక (హెచ్‌ఆర్‌డీ) ప్రతినిధులతో భేటీ కానుంది. ఈ ప్రత్యేక బహిరంగ విచారణ కార్యక్రమం ఫలితాలు, ఎన్?హెచ్‌ఆర్‌సీ తీసుకున్న చర్యలను విస్తృత స్థాయిలో తెలియజేసేందుకు మంగళవారం మధ్యాహ్నం 3.30 గంటలకు ఎన్‌హెచ్‌ఆర్‌సీ ప్రతినిధులు మీడియా సమావేశం నిర్వహించనున్నారు. మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన బాధితులకు అక్కడికక్కడే త్వరిత న్యాయం అందించేందుకు 2007 నుంచి ఎన్‌హెచ్‌ఆర్‌సీ వివిధ రాష్ట్రాల్లో ఎప్పటికప్పుడు ఇలాంటి ప్రత్యేక బహిరంగ విచారణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. గత వారం ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమం మంచి ఫలితాలను ఇచ్చింది. గతంలో ఉత్తరప్రదేశ్, బీహార్, కర్ణాటక, గుజరాత్, అస్సాం, మేఘాలయ, ఛత్తీస్‌గఢ్, మణిపూర్, మధ్యప్రదేశ్, పంజాబ్, కేరళ, పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్, జార?ండ్, అండమాన్-నికోబార్, నాగాలాండ్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, అరుణాచల్ ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, మహారాష్ట్రలలో ఈ కార్యక్రమాలను నిర్వహించింది.

## సమాజ సేవలో మానవత్వాన్ని చూపించిన ట్రస్ట్ కార్స్ యజమాని

- ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే మానవత్వం
- నాచారంలో ట్రస్ట్ కార్స్ పేరుతో సమాజ సేవ చేస్తున్న మహమ్మద్ రోషన్
- కలికాలంలో మానవత్వంతో అంకితభావం చూపించిన మహమ్మద్ రోషన్



**నాచారం,జులై27,(నవభూమి న్యూస్):** మానవత్వానికి చిరునామా... మంచితనానికి మారుపేరు... కొంచం సహాయం చేద్దాం.. అంటే ఎవరు రారు.. కానీ.. ఈ మానవ సమాజంలో అందరూ ఉండరు కొందరే.. ఉంటారు అందుకే మానవత్వానికి నిర్వచనం ట్రస్ట్ కార్స్ యజమాని మహమ్మద్ రోషన్. ఎదుటి వ్యకులు ఆపదలో ఉంటే ఆదుకొనే తత్వం అందరికీ ఉండదు.. వందల్లో కొందరికే అంకితభావం కల్గి ఉంటారు.. ఆ కోవకే చెందిన వ్యక్తి నాచారంలో ట్రస్టు కార్స్ పేరుతో ఇంటింటికి కారు అనే నినాదంతో శనివారం, ఆదివారం రోజులలో కారు మేలా నిర్వహిస్తూ పేద ప్రజలకు కారుచౌక గా కార్లను అందిస్తున్న ట్రస్ట్ కార్స్ యజమాని మహమ్మద్ రోషన్.. ఇదంతా ఎందుకు అంటే.. గత పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు హైదరాబాద్ పట్టణం వర్షపు నీటితో కాలనీ అన్నీ జలమయంతో సిటీ అంతా ట్రాఫిక్ స్తంభించిపోవడంతో సిటీ మొత్తం ట్రాఫిక్ జామ్ కావడం సహజం... ఆ మానవత్వం కలిగిన వ్యక్తి ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో నాచారం లోని



ట్రస్ట్ కార్స్ యజమాని తనతోటి సిబ్బందితో ఏకంగా ట్రాఫిక్ పోలీస్ వేషధారి తో వర్షం ను కూడా లెక్కచేయకుండా.. ట్రాఫిక్ ను కంట్రోల్ చేస్తూ..వచ్చిపోయే టు విల్లర్, వాహనాలను కంట్రోల్ చేస్తూ.. సేవ చేయడం అతనికీ చెల్లు.. అందంలో సందేహమే లేదంటూ.. స్థానిక ప్రజలు నాయకులు వచ్చి పోయే ప్రజల మన్ననలు పొందుతున్న.. ఈ మానవత్వం కలిగిన వ్యక్తిని మనందరం ఆచరిస్తే అందరికీ మేలు చేసిన వాళ్లవడం లో సందేహమే లేదు... ఇది సత్య.. తనకు నచ్చిన టాలెంట్ తో పదిమందికి సహాయంతో ఉచితంగా సహాయం చేస్తున్న మానవత్వానికి ప్రతిరూపంగా నిలుస్తున్న ట్రస్ట్ కార్స్ యజమాని మహమ్మద్ రోషన్ నిజానికి కలికాలంలో మానవత్వానికి ప్రతిరూపంగా నిలిచారు.

## డెమోక్రసీ అవార్డు ప్రదానోత్సవంలో సీఎం రేవంత్ ఉద్బోధ

**హైదరాబాద్, నవభూమి:** నాటి ఐడియాలజికల్ పాలిటిక్స్ పోయి ఇవాళ స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయన్నారు సీఎం రేవంత్ రెడ్డి. దేశ రాజకీయాల్లో సైద్ధాంతిక రాజకీయాలు పోయి, మేనేజ్మెంట్ పాలిటిక్స్ కీరోల్ ప్లే చేస్తున్నాయని అభిప్రాయపడ్డారు. కార్యకర్తలు పోయి వాలంటీర్ వ్యవస్థ వస్తోందన్నారు. కార్యకర్తలు లేని రాజకీయాలు దేశ భవిష్యత్ కు ప్రమాదకరమన్న రేవంత్.. యూనివర్సిటీలలో విద్యార్థి రాజకీయలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశ రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గించాల్సిన అవసరం ఉందని, ప్రతిపక్షాలు సహేతుకమైన సూచన చేస్తే తీసుకోవడానికి మాకు ఇబ్బంది లేదని రేవంత్ స్పష్టం చేశారు. అందుకే తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు శాసనసభ నుంచి ఎవరినీ సస్పెండ్ చేయలేదని కూడా రేవంత్ రెడ్డి చెప్పారు. దేశ రాజకీయాల్లో జైపాల్ రెడ్డి ఒక నిలువెత్తు శిఖరం అని కొనియాడిన రేవంత్ రెడ్డి.. పీవీ, జైపాల్ రెడ్డి లాంటి వారి స్ఫూర్తి తెలంగాణ రాజకీయాల్లో ఉండాలని ఆకాంక్షించారు. 'జైపాల్ రెడ్డి డెమోక్రసీ అవార్డు' ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక అంశాలపై కూలంకషంగా మాట్లాడారు. విద్యార్థి నాయకుడిగా, శాసన సభ్యుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా, రాజ్యసభ సభ్యుడిగా, కేంద్రమంత్రిగా వివిధ హోదాల్లో జైపాల్ రెడ్డి పని చేసి, దేశానికే తలమానికమైన పనులు చేశారని చెప్పారు. స్వర్గీయ జైపాల్ రెడ్డి గొప్పతనం గురించి చెబుతూ సీఎం రేవంత్ ఇంకా ఏమన్నారంటే.. '1969 లో తొలిసారి కల్వకుర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. నాలుగుసార్లు శాసనసభ్యుడిగా, 5 సార్లు లోక్ సభ సభ్యుడిగా, 2 సార్లు రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా పనిచేశారు. పెట్రోలియం శాఖ నిర్వహిస్తున్న సమయంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారు. సమాచార శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ప్రసార భారతి చట్టాన్ని దేశానికి అందించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర ఉండాలని ఆయన విశ్వసించి ఈ చట్టాన్ని తీసుకొచ్చారు. పార్లమెంట్ లో రాణించిన వారి నుంచి మేధావుల వరకు ఎవరితోనూ జైపాల్ రెడ్డితో వ్యక్తిగత వైరం లేదు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా దేశ రాజకీయాల్లో బలమైన ముద్ర వేసిన వ్యక్తి జైపాల్ రెడ్డి గారు.

## నల్ల పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్,ఎమ్మెల్సీ శంభీ పూర్ రాజ్





**కుత్బుల్లాపూర్ - జూలై 27:(నవభూమి ప్రతినిధి)** బాచుపల్లి మండల పరిధి బాచుపల్లి గ్రామంలోని నల్లపోచమ్మ దేవాలయం ఏడు గుళ్లలో రాష్ట్ర నాయకులు, ఎమ్మెల్సీ ఆహ్వానం మేరకు భోనాల పండుగ ప్రత్యేక పూజ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజ్ ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.నల్లపోచమ్మ అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. బాచుపల్లి మండల ప్రజలందరికీ భోనాల పండుగ శుభాకాంక్షలు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కాసాని సుధాకర్, కాసాని వీరేష్, ఆగం రాజు, బాలాజీ నాయక్, బిఆర్ఎస్ పార్టీ నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, జీహెచ్ఎంసి కార్పొరేటు జగన్, హేమలత సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## అభివృద్ధి ప్రదాత, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌కు ఆత్మీయ ఆహ్వానం

**కుత్బుల్లాపూర్ - జూలై 27:(నవభూమి ప్రతినిధి)** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,సంక్షేమ సంఘాల సభ్యులు మహిళా నాయకురాలు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు.





# ఘనంగా మియాపూర్ కార్పొరేటర్ జన్మదిన వేడుకలు

■ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూలై 27:** మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని నాగార్జున ఎన్క్లేవ్ లోని కార్పొరేటర్ నివాసంలో హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డి, ఇతర నాయకులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తన అనుచరులతో కలిసి కార్పొరేటర్ శ్రీకాంత్ కు శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కు సీనియర్ నాయకులు మద్రాపు గంగాధర్ రావు, తూడి ప్రవీణ్, మోహన్ ముదిరాజ్, ఎంవి ప్రసాద్, అక్బర్ ఖాన్, ఎండి అక్తర్, చంద్రిక ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ముఖ్యమంత్రిపై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అనుచితవ్యాఖ్యలపై దుండిగల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

■ సీఎం రేవంత్ రెడ్డికి భేషరతుగా క్షమాపణ చెప్పాలి



**కుత్బుల్లాపూర్ - జూలై 27:(నవభూమి ప్రతినిధి)** హుజూరాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సిఎం రేవంత్ రెడ్డి పై ఇష్టానుసారంగా మాట్లాడి ప్రజల కాంగ్రెస్ నాయకుల కార్యకర్తల మనోభావాలు దెబ్బతినే విధంగా ఉన్నాయని, వెంటనే ముఖ్యమంత్రి కి క్షమాపణ చెప్పాలని రాష్ట్ర టీపీసీసీ క్యాంపెనింగ్ కమిటీ సభ్యులు లద్దిపీర్ల నర్సింగ్ రావు గౌడ్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం నర్సింగ్ గౌడ్ ఆధ్వర్యంలో దుండిగల్ పోలీస్ స్టేషన్ సీఐ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ మంత్రి చేసిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని ఆ కేసు విషయం బట్టబయలై ఇటీవల అరెస్టుల వరకు కొనసాగుతున్న సందర్భంలో దాన్ని కప్పిపుచ్చుకోవడం కోసం కల్వకుంట్ల వారి మెప్పు కోసం ఎమ్మెల్యేపాడి కౌశిక్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఫోన్ టాపింగ్ లకు పాల్పడుతున్నారని తెలపడం సిగ్గుచేటు అని తెలిపారు. ముఖ్యమంత్రిపై ఆయన చేసిన వ్యాఖ్యలు దొంగే దొంగ అనే చందంగా ఉందని, రాష్ట్ర ప్రజలందరూ ఫోన్ టాపింగులు చేసిన వారు ప్రజలకు తెలుసునని, ఇప్పటికైనా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ముఖ్యమంత్రిపై నోటికొచ్చినట్లు చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల క్షమాపణ తెలపాలని. లేనిచో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సంఘటితంగా క్షమాపణలు తెలిపే వరకు పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, జక్కుల మల్లేష్, కొత్తపేట శ్రీనివాస్, సిరిగాళ్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

## శాంతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీకి కార్పొరేటర్ అభినందన

■ కమిటీ సభ్యులను సత్కరించిన మాధవరం రోజా దేవి





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 27:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్‌లో శాంతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు శనివారం గౌరవ కార్పొరేటర్ మాధవరం రోజా దేవిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నూతన కమిటీ ప్రెసిడెంట్ కె. శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ ఎస్.ఎల్.ఎన్. రెడ్డి, కోశాధికారి ఏ. కిషోర్, అడ్వైజర్ సత్యయ్యలకు శుభాకాంక్షలు తెలియజేశారు. వారికి శాలువా కప్పి సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...కాలనీలో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను కమిటీ ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. సంబంధిత అధికారులతో చర్చించి వీలైనంత త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రెసిడెంట్లు కె. మురళి మోహన్, ఎం. ప్రవీణ్ కుమార్, కె. మురళి గౌడ్, కమిటీ సభ్యులు మురళీకృష్ణ, బి. నవీన్ కుమార్, నరసింహ చారి, కె. మహేష్, ప్రవీణ్, కె. ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# బాలయ్య నగర్ సమస్యలు పరిష్కరిస్తా: మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్– జూలై 27:(నవభూమి ప్రతినిధి)–** నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ గా గాజులరామారం, బాలయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కలిసి వినతిపత్రం అందజేశారు. బాలయ్య నగర్ లో కొన్ని సంవత్సరాల నుండి నెలకొన్న డ్రైనేజీ,రోడ్లసమస్యలనుపరిష్కరించాలని అసోసియేషన్ సభ్యులు మాజీ ఎమ్మెల్యేనికోరడంజరిగింది.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ సానుకూలంగా స్పందించి బాలయ్య నగర్ రోడ్డు, డ్రైనేజీ సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గంగారం, ప్రేమ్ కుమార్, బాలాజీ, రవి, వెంకట్, నాగరాజు, శ్రీకాంత్, సిహెచ్ మల్లేష్, రాజు, బాబురావు తదితరులు పాల్గొన్నారు

# బోనాల ఉత్సవాలో పాల్గొన్న పురుష శ్రీనివాస్ యాదవ్



**కుత్బుల్లాపూర్ – జూలై 27:(నవభూమి ప్రతినిధి)** గాజులరామారం125 డివిజన్ బతుకమ్మ బండ శివయ్య బస్తిలో ప్రెసిడెంట్ శివయ్య గారు నిర్వహించినటువంటి బోనాల పండుగ పూజ కార్యక్రమంలో పాల్గొన్న పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్ గారు మరియు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శివా నాయక్ గోపాల్ యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు

# ఎంపీ వద్దిరాజు సమీప బంధువు మయూరి తండ్రి కన్నుమూత: రామరాజుకు ఘనంగా నివాళులు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 27:** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సమీప బంధువు మయూరి తండ్రి స్వర్గీయ మక్కాజీ రామరాజు చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించారు. రామరాజు గత ఏడాది ఆగస్ట్ 6వతేదీన స్వర్గస్తులు కాగా, ఆయన ప్రథమ వర్ధంతి (సంవత్సరీకం) ఆదివారం హైదరాబాద్ నాచారం ఏఎన్ఆర్ ఫంక్షన్ హాలులో జరిగింది.ఈ కార్యానికి ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్,ఊసా రఘు,మర్రి రంగారావు, ఇంతియాజ్, సలీం తదితరులతో కలిసి హాజరై



దివంగత రామరాజు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా రామరాజు కుమార్తె మయూరి,ఆమె భర్త, తమిళనాడుకు చెందిన మాజీ ఎమ్మెల్యే, డీఎంకే నాయకుడు శేఖర్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు



# దేశంలో రాజ్యాంగంపై దాడి జరుగుతుంది

- అనారోగ్యం కారణంతోటే బయటికి వచ్చా
- ప్రజల సమస్యలపై పాటలతో సమాధానం చెప్తా
- దండకారణ్య స్పెషల్ జోన్ మాజీ కమిటీ సభ్యులు మాల సంజీవ్



**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, జూలై 27:** దేశంలో రాజ్యాంగంపై దాడి జరుగుతోందని, ఉన్న కొద్దిపాటి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టుకోవాలని జననాట్యమండలి సీనియర్ సభ్యులు, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులుగా పనిచేసి ఇటీవల జనజీవన స్రవంతిలో కలిసిన మాల సంజీవ్ అన్నారు. ఆదివారం యాప్రాల్ లో జననాట్యమండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ కలయిక సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను లొంగిపోలేదని, అనారోగ్య కారణాలతో మాత్రమే సాయుధ పోరాటం నుండి లీగల్‌గా వెనక్కి వచ్చానని స్పష్టం చేశారు. అయితే యాప్రాల్ ప్రజల్లో పాట రూపంలో తిరిగి వస్తున్నానని, ఇకనుంచి కళాపథంలోనే కొనసాగుతానని తెలిపారు. గత 50 ఏళ్లుగా ప్రజల కోసం పని చేశాను. నా సంగీత పయనం యాప్రాల్‌లో భజన గీతాలతో మొదలై, ప్రజా గాయకుడిగా మారానన్నారు. సాంస్కృతిక ఉద్యమాల పునాది యాప్రాల్, అల్వాల్, వెంకటాపురం ప్రాంతాలు అని పేర్కొన్నారు. 1977 నుండి 1980 వరకు కుటామిలో, అనంతరం గద్దర్‌తో కలిసి దేశవ్యాప్తంగా పనిచేసి 1996లో అడవిలోకి వెళ్లి మనుగూరు మండలంలో డీవీసీ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహించానన్నారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన 15 వేల మంది దళ సభ్యులను స్మరించుకుంటూ విప్లవ గీతాలు ఆలపించి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో సినీ నిర్మాత వి.నరసింహారావు, గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి జి వి సూర్య కిరణ్ , రాజనర్సింహ, పార్వతి, సీఎల్.యాదగిరి, ప్రేమ్ కుమార్, అనిల్, రాజు, స్థానిక కళాకారులు గోపాల్, బాబు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లిలో నిర్మాత ఏఎం రత్నం సందడి

- హరిహర వీరమల్లుకి భారీ స్పందన





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 27:** పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రానికి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తున్నది. ఈ నేపథ్యంలో శనివారం కూకట్‌పల్లి మల్లికార్జున భ్రమరాంబ థియేటర్‌లో ప్రేక్షకుల మధ్య నిర్మాత ఏఎం రత్నం కేక్ కట్ చేసి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పవన్ అభిమానులు, జనసేన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. థియేటర్ వద్ద హర్షధ్వానాలతో టపాకాయలు కాల్చారు. పవన్ కళ్యాణ్ డబ్బు కోసం కాదని, సమాజం కోసం సినిమాలు చేస్తారని, హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను రక్షించడంలో ముందుంటారని రత్నం కొనియాడారు. ఇంత భారీ స్థాయిలో స్పందన తెలిపిన అభిమానులకు, ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఫ్యూచర్ జనరేషన్ తప్పక చూసేయాల్సిన సినిమా ఇదే అని పేర్కొన్నారు. అభిమానులు మాట్లాడుతూ...సోషల్ మీడియాలో దుష్ ప్రచారాల్ని మానేయాలన్నారు. ఒకసారి సినిమా చూశారంటే దాని ప్రాముఖ్యత అర్థమవుతుందన్నారు. ఇది తెలుగు చిత్రసీమలో రికార్డులను తిరగరాస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# జాతీయ జెండా ఎగరవేత కార్యక్రమంలో సేవాదళ్ ఘనత

- బండి రమేష్ ఆధ్వర్యంలో దేశభక్తి కార్యక్రమం
- పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లోకి విస్తరించాల్సిన అవసరం ఉంది



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 27:** కూకట్పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ హేమ దుర్గా భవన్ పార్టీ కార్యాలయంలో ఈరోజు జాతీయ జెండా ఎగరవేత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కాంగ్రెస్ సేవాదళ్ తరఫున ప్రతి నెల చివరి ఆదివారం జాతీయ పతాకాన్ని ఎగురవేసే ఆనవాయితీని కొనసాగిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ...సేవాదళ్ నిర్వహించే ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ ఏకతా, సమానత్వం, దేశభక్తికి నిదర్శనం. కుల, మత, వర్గ, ప్రాంత భేదాలు లేకుండా సమాజాన్ని ఐక్యంగా చేర్చే ఉద్దేశ్యంతో ఈ జెండా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లోకి విస్తరించాల్సిన అవసరం ఉందని, ప్రతి కార్యకర్త పేద ప్రజలతో ఉండాలని, వారి హక్కులను కాపాడేందుకు ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ టీపీసీసీ జనరల్ సెక్రటరీ, డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ ఎండి వాజిద్ పాషా, రాష్ట్ర కార్యదర్శులు జే.మధు, బొట్టు శ్రీను, నాయకులు అంజిద్ అలీ, ఎండి యూసఫ్ పాషా, గౌస్ భాయ్, సదత్ అక్రమ్ భాయ్ పాల్గొన్నారు. జీహెచ్ఎంసీ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తూము వేణు, పార్టీ సీనియర్ నేత గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కార్పొరేటర్ గంధం రాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్, బీసీ సెల్ చైర్మన్ తూము సంతోష్, మార్కెట్ డైరెక్టర్లు అయాజ్, అస్లాం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి సలీం, శివ చౌదరి, నయీం, సాయిరాం, రమణ, శ్రావణ్, వాసు, మహిళా నేతలు ఏం.సంధ్య, సాయి తులసి తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ పార్లమెంటేరియన్, మాజీ కేంద్రమంత్రి, సూదిని జైపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 27:** రాష్ట్ర, దేశ రాజకీయాల్లో జైపాల్ రెడ్డి ఒక ఉన్నత శిఖరం, ప్రజాస్వామ్యం, రాజకీయాల పట్ల లోతైన అవగాహన ఉన్న వ్యక్తి జైపాల్ రెడ్డి అని అన్నారు. ప్రతి అంశంపై అద్భుతమైన వాగ్ధాటి, చతురత ఆయన సొంతమన్నారు. విద్యార్థి నాయకుడిగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్రమంత్రిగా అనునిత్యం ప్రజల కోసమే పని చేశారు. తెలంగాణ రాష్ట్ర సాకారంలో జైపాల్ రెడ్డి పోషించిన పాత్ర ప్రజలెప్పుడూ మరిచిపోలేరని గుర్తుచేసుకున్నారు. రాజకీయాల్లో ఎప్పుడూ విలువల విషయంలో రాజీ పడలేదని, నిష్కళంక నేతగా, విలువలకు ప్రతీకగా జైపాల్ రెడ్డి నిలిచారన్నారు. దక్షిణాది నుంచి తొలిసారి ఉత్తమ పార్లమెంటేరియన్ పురస్కారం అందుకున్న నేతగా జైపాల్ రెడ్డి ఘనత సాధించారన్నారు. వారి ఆశయాలను, ఆకాంక్షలను ముందుకు తీసుకుపోవడమే ఆయనకు నిజమైన నివాళి అన్నారు.

## గ్రీన్ హిల్స్ కాలనీ సంక్షేమ సంఘం నూతన భవన నిర్మాణ పనులు ప్రారంభం

### కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన నెమలి అనిల్ కుమార్



**ఉపల్ -నవభూమి :** మల్లాపూర్ డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీలో సంక్షేమ సంఘం నూతన భవన నిర్మాణ పనులు ఆదివారం ప్రారంభం అయ్యాయి.ఈ కార్యక్రమానికి గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ విచ్చేసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు,ఈ సందర్భంగా తమ సంక్షేమం కోసం సమస్యలను వివరించుకునేందుకు సమావేశ భవనాన్ని నిర్మిస్తున్నందుకు గ్రీన్ హిల్స్ కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది, ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ గ్రీన్ హిల్స్ కాలనీ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్త మల్లారెడ్డి ,వర్కింగ్ ప్రెసిడెంట్ దేవిరెడ్డి రంగారెడ్డి ,సంయుక్త కార్యదర్శి నెమలి సురేష్ , శేఖర్ ,వెంకట్ రెడ్డి ,హనుమంత్ ,శ్రీనివాస్ ,మాధవ్ ,అనిల్ ,హరి ,సంపత్ పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ - నవభూమి:** బోనాల ఉత్సవాలలో భాగంగా ఉప్పల్ నియోజకవర్గం ఉప్పల్ డివిజన్ లోని న్యూ శాంతి నగర్ ఉప్పలమ్మ అమ్మవారి ఆలయం,పద్మావతి కాలనీ పోచమ్మ దేవాలయం,భరత్ నగర్ మాల్ మైసమ్మ దేవాలయం,సెవెన్ హిల్స్ కాలనీ రేణుక ఎల్లమ్మ దేవాలయలో అమ్మవారిని



దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ కమిటీ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు

## మల్కాజిగిరి ఎంపీ ఈటల చేతుల మీదుగా

# బాలానగర్ బీజేపీ కార్యాలయం ప్రారంభం

- డాక్టర్ కిరణ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం ఏర్పాటు
- డాక్టర్ ప్రొఫెషన్‌లో ఉన్న వ్యక్తి రాజకీయాల్లోకి ఎందుకు వచ్చాడంటూ ఈటల ఆరా?
- తండ్రి వారసత్వాన్ని కిరణ్ నిలబెడుతున్నాడన్న మాట అంటూ ఎంపీ ఈటల సంతోషం





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 27:** మేడ్చల్ మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ ఆదివారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్ బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభించారు. బాలానగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ కిరణ్ ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం ఎంపీ ఈటెల రాజేందర్ లోపల కూర్చుని పార్టీ శ్రేణులతో ముచ్చటించారు. అనంతరం డాక్టర్ కిరణ్ నివాసానికి బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వెళ్లారు. అక్కడ డాక్టర్ కిరణ్ కుటుంబ సభ్యులతో ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడారు. పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి చేసిన ఏర్పాట్లు, భారీ జనసమీకరణ చూసి ఎంపీ ఈటెల రాజేందర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన డాక్టర్ కిరణ్‌ను ఉద్దేశించి ఒక డాక్టర్ ప్రొఫెషన్‌లో ఉన్న వ్యక్తి రాజకీయాల్లోకి ఎందుకు వచ్చాడు? అని ఆరా తీశారు. అక్కడ ఉన్న నాయకులు సమాధానమిస్తూ, డాక్టర్ కిరణ్ తండ్రి నర్సింగ్ రావు 20 సంవత్సరాల క్రితమే బీజేపీ పార్టీ నుండి కౌన్సిలర్‌గా గెలిచి ప్రజలకు సేవలందించారని తెలిపారు. ఓహో! తండ్రి వారసత్వాన్ని నిలబెడుతున్నాడన్న మాట అంటూ ఎంపీ ఈటెల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి మాధవరం కాంతా రావు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు మల్లారెడ్డి, బీజేపీ కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు, ఫతేనగర్ డివిజన్ బీజేపీ కాంటెస్ట్ కార్పొరేటర్ కంచి మహేందర్, బాలానగర్ డివిజన్ బీజేపీ కాంటెస్ట్ కార్పొరేటర్ యాసా నర్సిరెడ్డి, మాజీ కౌన్సిలర్ శంకర్ రెడ్డి, బాలానగర్ డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు గిడిమెట్ల రమేష్, శివరంజని తదితరులు పాల్గొన్నారు.

## పీజేఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు కర్క నాగరాజుకు

# బ్రాండ్ ఆఫ్ ఇండియా 2025 పురస్కారం

- దేశవ్యాప్తంగా గణనీయమైన ప్రభావాన్ని చూపిన 60 మంది ప్రముఖులలో కర్క నాగరాజు ఎంపిక






**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 27:** పీజేఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు, అఖిల భారత అంబేద్కర్ యువజన సంఘం (ఏఐఏవైఎస్) గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కర్క నాగరాజు బ్రాండ్ ఆఫ్ ఇండియా 2025 పురస్కారంతో సత్కరించబడ్డారు. జూబ్లీహిల్స్‌లోని దాస్‌పల్లా హోటల్‌లో జరిగిన ఓ మహోన్నత కార్యక్రమంలో ఈ ప్రతిష్టాత్మక అవార్డును ఆయన అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఈ పురస్కారం అందుకున్నందుకు ఆయన గర్వంగా నిలిచారు. సామాజిక సేవారంగంలో ఆయన చేసిన విశేష కృషికి గాను అనెలైప్ గ్రూప్ ఈ విశిష్ట గుర్తింపును అందించింది. అనెలైప్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ జకీర్ హుస్సేన్, సిద్ధన్న కోల శివకుమార్ స్వామి మహారాజ్, ప్రముఖ విద్యావేత్త మల్లా రాము నాయుడు లతో పాటు పలువురు ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు, మీడియా ప్రతినిధుల సమక్షంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. దేశవ్యాప్తంగా వివిధ నగరాల నుండి వివిధ రంగాలలో గణనీయమైన ప్రభావాన్ని చూపిన 60 మంది ప్రముఖులలో కర్క నాగరాజు ఎంపికయ్యారు. సామాజిక సంక్షేమం, అట్టడుగు వర్గాల అభ్యున్నతి, క్షేత్రస్థాయి అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆయనకున్న నిరంతర నిబద్ధతకు ఈ పురస్కారం నిదర్శనం. ఈ గుర్తింపు పట్ల కర్క నాగరాజు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. సమానత్వం, సమగ్ర సమాజాన్ని నిర్మించడం కోసం నిరంతరం కృషి చేస్తానని పునరుద్ఘాటించారు. ఈ పురస్కారం కేవలం నా వ్యక్తిగత విజయం కాదు, ఈ ప్రయాణంలో నాతో నడిచిన ఎంతో మంది సహచరులు, మార్గదర్శకులు, స్నేహితులు మరియు శ్రేయోభిలాషులందరికీ ఇది ప్రతిబింబమన్నారు. ప్రతి ఒక్కరూ వారి వంతుగా నా ఎదుగుదలకు తోడ్పడ్డారని, నేర్చుకోవడానికి... సేవ చేయడానికి లభించిన ప్రతి అవకాశానికి నేను కృతజ్ఞుడను అని ఆయన అన్నారు. కష్టపడటం, నిజాయితీ, తన విలువలకు కట్టుబడి ఉండటమే నిజమైన విజయాన్ని నిర్వచిస్తుందని నేను ఎల్లప్పుడూ నమ్ముతానన్నారు. ఈ క్షణం పట్టుదల ఎప్పుడూ గుర్తించబడకుండా పోదని గుర్తు చేస్తుందని, ఇది మరింత మెరుగైన దాని కోసం కృషి చేయడానికి నన్ను ప్రేరేపిస్తుంది అని నాగరాజు పేర్కొన్నారు. ఈ గౌరవానికి మరోసారి అందరికీ ధన్యవాదాలు తెలిపారు. గొప్ప గౌరవంతో, కృతజ్ఞత నిండిన హృదయంతో దీనిని స్వీకరిస్తున్నానని ఆయన తెలియజేశారు.

## రేణుకా ఎల్లమ్మ - నల్ల పోచమ్మ బోనాల ఉత్సవాల్లో కాలనీ అధ్యక్షులు సాతాని గోపాల్



**కుత్బుల్లాపూర్ - జూలై :27 (నవభూమిప్రతినిధి)** రావి.నారాయణరెడ్డి నగర్ అసోసియేషన్ఆధ్వర్యంలో. శ్రీ రేణుక ఎల్లమ్మ శ్రీ నల్ల పోచమ్మ బోనాల జాతర. సందర్భముగా భక్తులు సమర్పించిన వడిబియాన్ని. అన్నదానం నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో పాల్గొన్న. కాలనీ అధ్యక్షుడు. సాతాల గోపాల్. ఉపాధ్యక్షులు. కే పరమేష్. అడ్వైజర్. కే గోపి. కోశాధికారి. ఐ గంగాధర్ రావు. ఎస్ ప్రసాద్. యోగేశ్వరరావు. సిహెచ్ రాజు. ఎం రాజు. ముఖలింగం. తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ పోచమ్మ శ్రీ శ్రీ రథమ్మా అమ్మవార్ల బోనాలకు ముఖ్య అతిధిగా హాజరైన కొలన్





**కుత్బుల్లాపూర్ - జూలై 27:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి స్వగ్రామమైన బాచుపల్లి శ్రీ శ్రీ పోచమ్మ శ్రీ శ్రీ రథమ్మా అమ్మవార్ల బోనాలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు .అనంతరం నిర్వహించిన ఫలహారం బండి కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నా రాష్ట్ర చీఫ్ శాసన మండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి గార్లు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమం-వేల్ఫేర్ రాష్ట్ర కార్యదర్శిగా కార్తీక్ పటేల్

**కుత్బుల్లాపూర్ - జూలై 27:(నవభూమి ప్రతినిధి)** బీసీ సంక్షేమ వేల్ఫేర్ రాష్ట్ర కార్యదర్శి గా కార్తీక్ పటేల్ ఎన్నికయ్యారు.ఆదివారం బిసీ సంక్షేమ -వేల్ఫేర్ జాతీయ కార్యదర్శి ఆర్ కృష్ణయ్య చేతులు మీదుగా కార్తీ క్ పటేల్ నియామకం ప్రతం అందజేశారు. ఈ సందర్భంగా కార్తీ క్ పటేల్ మాట్లాడుతూ బీసీల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని కృషి చేస్తానన్నారు.తనకు పదవికి ఇచ్చినందుకు ఆర్ కృష్ణయ్య కు కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధిలో ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు సంక్షేమ సంఘాలు వారధిగా ఉండాలి

■ బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్- జూలై 27:(నవభూమి ప్రతినిధి)** గాజుల రామారం డివిజన్ ఉషోదయ కాలనీ ఫేజ్-3 సోషల్ అండ్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ కమిటీ సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలోని ప్రధాన రహదారికీ ఇరువైపులా ఫుట్ పాత్ నిర్మాణం చేపట్టాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ అభివృద్ధిలో సంక్షేమ సంఘాలు ప్రజాప్రతినిధులకు, ప్రజలకు మధ్య వారధిగా ఉండాలన్నారు. కాలనీ అభివృద్ధిలో నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు రవికాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ లోవ కుమార్, ఉపాధ్యక్షులు వెంకన్న, ఎండీ. జమీల్, రఘుపతి రెడ్డి, ఉపేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, జాయింట్సెక్రటరీఎండి.సామియుద్దీన్, సూర్య మౌళి రెడ్డి, వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రవీంద్రా రెడ్డి, మణికంఠ, గణేష్ గౌడ్, మహిళా కార్యదర్శి దివ్యా రెడ్డి, అనిత, కోశాధికారి నరసింహ చారి, సంయుక్త కోశాధికారి ఆర్.సతీష్, ధర్మ రాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు మారుతి నాయుడు, నాగేశ్వర రావు, ఆంజనేయులు, సత్యనారాయణ, ప్రవీణ్, తులసి రామ్, వంశీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ కాలనీ అభివృద్ధికి నా సహాయ సహకారాలు అందిస్తా

■ బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - జూలై 27:(నవభూమి ప్రతినిధి)** కొంపల్లి మున్సిపాలిటీ బ్యాంక్ కాలనీ కాలనీ వాసులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో అంతర్గత రోడ్లు, వీధి దీపాలు, డివైడర్లను మరమ్మత్తు చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గత 12 ఏళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్నీ మున్సిపాలిటీలు, జీహెచ్ఎంసీ ప్రాంతాలలోని అన్నీ కాలనీలను కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధిపరిచామని, రానున్న రోజుల్లో కూడా బ్యాంక్ కాలనీ అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కిట్టు, ఆనంద్, ప్రవీణ్, అభిలాష్, కెవిఆర్, రామభద్ర, రాజు తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ నూతన కార్యాలయం ప్రారంభం

■ బాలానగర్ డివిజన్ కేంద్రంగా పార్టీ విస్తరణకు శ్రీకారం

■ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీ ఈటల, వడ్డేపల్లి రాజేశ్వరరావు





**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 27:** బాలానగర్ డివిజన్లో బీజేపీ పార్టీ నూతన కార్యాలయాన్ని శనివారం ఘనంగా ప్రారంభించారు. డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ కిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యాలయాన్ని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ...ఈ కార్యాలయం ద్వారా పార్టీ కార్యకలాపాలు మరింత చురుకుగా కొనసాగుతాయి. ప్రజలకు చేరువయ్యే మరొక కేంద్రంగా ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జి మాధవరం కాంతారావు, జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి యాంజాల పద్మయ, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి పాల్గొన్నారు. బాలానగర్ డివిజన్కు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఏఎంసీ డైరెక్టర్ అరుణ్ కుమారునికి బండి రమేష్ ఆశీర్వచనం



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 27:** కూకట్ పల్లి ప్రాంతంలోని తెలంగాణ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో శనివారం ఏఎంసీ డైరెక్టర్ అరుణ్ కుమారుడి పంచకట్టు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ కుమారునికి ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను అభినందించి, బాలుడి భవిష్యత్తు కోసం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, లక్ష్మయ్య, ప్రకాష్, రాజేందర్, అరుణ్, అయాజ్, అస్లాం, గోవింద్, శ్రావణ్, మాధురి రాము, శేఖర్, వాసు, పర్వేజ్, వీరబాబు, లక్ష్మి, పుష్ప రెడ్డి, రమాదేవి, జోజమ్మ, కృష్ణవేణి, జ్యోతి, భారతమ్మ పాల్గొన్నారు

## టీపీఎస్ కృష్ణానగర్, హెవెన్ డౌన్ కాలనీలను సందర్శించిన ముప్పు శ్రీనివాస్ రెడ్డి



**నాగారం, జులై 27,(నవభూమి న్యూస్):** నాగారం మున్సిపాలిటీ పరిధిలో టీపీఎస్ కృష్ణానగర్ అసోసియేషన్ సభ్యులు, హెవెన్ డౌన్ కాలనీ అసోసియేషన్ సభ్యుల పిలుపు మేరకు ఆదివారం నాగారం మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ రెండు కాలనీలను సందర్శించి కాలనీలలో ఉన్న సమస్యలపై క్షుణ్ణంగా పరిశీలించి అభివృద్ధి కోసం కాలనీ ప్రజలు,నాయకులతో చర్చించించారు.అనంతరం ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ టీపీఎస్ కృష్ణానగర్ అసోసియేషన్ సభ్యులు, హెవెన్ డౌన్ కాలనీ అసోసియేషన్ సభ్యుల సమక్షంలో వారి కాలనీ లోని స్థానిక సమస్యలపై సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, గోధుమకుంట మాజీ ఎంపీటీసీ కిరణ్ జ్యోతి, ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగేటి పర్వత రెడ్డి,గోధుమగుంట మాజీ వార్డు సభ్యులు చీర శేఖర్,టీవీఎస్ కృష్ణ నగర్ కాలనీ అధ్యక్షులు సంతోష్ రెడ్డి,హెవెన్ డౌన్ కాలనీ అధ్యక్షులు బండారి రమేష్, ఈరయ్య, రెండు కాలనీలా అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు

## బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్యకు సన్మానం



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూలై 27:** బుద్ధ వనం ప్రత్యేక అధికారిగా నియమితులైన మల్లేపల్లి లక్ష్మయ్యను ఆదివారం సినియర్ అంబేద్కరిస్టు కమర్షియల్ ట్యాక్స్ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెల్ల సుధాకర్ మర్యాద పూర్వం కలిసి సన్మానించారు . కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్ పాల్గొన్నారు.

## సంక్షోభంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రజా ఉద్యమాలే మార్గం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు భాస్కర్
- మేడ్చల్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం




**కాప్రా, జులై 27,(నవభూమి న్యూస్):** మతతత్వ రాజకీయాలకు కార్పొరేట్ శక్తులు మద్దతు ఇవ్వడం దేశానికి అత్యంత ప్రమాదకరమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు భాస్కర్ హెచ్చరించారు. ఆదివారం మేడ్చల్ జిల్లా సిపిఎం కార్యాలయం కమలానగర్‌లో జరిగిన సిపిఎం శాఖా కార్యదర్శుల విస్తృత స్థాయి సమావేశం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జె.చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు భాస్కర్ హాజరయ్యారు.

ఈ సమావేశ ప్రారంభంలో కేరళ మాజీ ముఖ్యమంత్రి వి.ఎస్. అచ్యుతానందన్‌కు నివాళి అర్పిస్తూ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆర్థిక వ్యవస్థను ప్రస్తావిస్తూ పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. నయా ఉదారవాద విధానాలు, పెట్టుబడిదారులకు అనుకూలంగా రూపొందిన ఆర్థిక విధానాలే ఈ దుస్థితికి కారణం. అమెరికాలో కోవిడ్ అనంతర కాలంలో పరిస్థితులు మరింత దారుణంగా మారాయి. నిరుద్యోగం, వలసలు పెరిగాయి. తమ ప్రయోజనాల కోసం అమెరికా యుద్ధాలను ప్రోత్సహిస్తోంది. చైనాతో వాణిజ్య యుద్ధాలు కొనసాగిస్తున్నది. భారతదేశంలోని పరిస్థితులపై మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం నయా వాద విధానాలను అమలు చేస్తూ, దేశాన్ని కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతోంది. నిజ వేతనాలు తగ్గిపోతున్నాయి. సంపద కొద్ది మంది చేతుల్లో కేంద్రీకృతమవుతోంది. అమెరికాతో వ్యాపార ఒప్పందాల వల్ల తెలంగాణ రైతులకు నష్టం కలుగుతోంది. పాలు, సోయాబీన్ దిగుమతుల కారణంగా పంటలకు ధరలు పడిపోతున్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీలంక, బంగ్లాదేశ్ దేశాల పరిస్థితులను ఉదాహరణగా చెబుతూ, "ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ ఆదేశాలతో ఆ దేశాలు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొన్నాయి. భారత్ కూడా అదే దిశగా వెళ్లే ప్రమాదం ఉంది. ప్రజలే దీనికి ప్రతిఘటించాలి," అని పిలుపునిచ్చారు. మతతత్వ శక్తుల కుట్రల్ని విశ్లేషిస్తూ.. పాల్గాం దాడి సందర్భంలో ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై మోడీ మౌనంగా ఉండడం అనుమానాస్పదం. హిందుత్వాన్ని ముందుకు తేవాలనే కుతంత్రమే కనిపించింది అన్నారు. భారత్ నాలుగో ఆర్థిక శక్తిగా మారుతోంది అనే మోడీ మాటలు, కేవలం కార్పొరేట్‌లకు మద్దతుగా ఉన్నవే. సామాజిక అసమానతలు పెరిగిపోతున్న దేశంలో ఇది అర్థవంతమైన వాదన కాదు. ప్రభుత్వ రంగాన్ని సర్వనాశనం చేసి, సహజ వనరులను కార్పొరేట్‌లకు అప్పగించేందుకు మావోయిస్టులపై ఆపరేషన్ కగార్ పేరుతో దాడులు చేయడం కుట్రే, అని పాలడుగు భాస్కర్ విమర్శించారు. ఈ సంక్షోభ పరిస్థితుల నుంచి బయటపడాలంటే ప్రజా ఉద్యమాలు, సామూహిక పోరాటాలే మార్గమని స్పష్టం చేశారు. అన్ని రంగాలలో ప్రజలతో కలిసి ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పి.సత్యం మాట్లాడుతూ.. మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా నిరంతర పోరాటం కొనసాగించాలి. సమస్యలపై ప్రజా ఆందోళనలతో పాటు, పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలి అని అన్నారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కె.రవి మాట్లాడుతూ.. స్థానిక సమస్యలపై ఉద్యమాలు నిర్వహించేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలి. పార్టీ కార్యకలాపాల్లో యువతను ఆకర్షించేందుకు మరింత ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఐ.రాజశేఖర్, ఎ.అశోక్, ఎం.వినోద, కమిటి సభ్యులు, సీనియర్ నాయకులు, పూర్తి కాలం కార్యకర్తలు, శాఖా కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు, ఫ్రాక్షన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత న్యాయ సహాయ శిబిరంతో అనేక మందికి చేయూత

- వివి లా అసోసియేట్స్, లీగల్ క్రాఫ్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత శిబిరం



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జులై 27:** వివేక్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో వివి లా అసోసియేట్స్, లీగల్ క్రాఫ్ట్ సంయుక్త ఆధ్వర్యంలో కూకట్ పల్లిలోని వివేక్ నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం ఉచిత న్యాయ సహాయ శిబిరం ఘనంగా జరిగింది. ఈ శిబిరానికి ఉదయం 9 గంటల నుంచే ప్రజలు తరలివచ్చి న్యాయ సలహాలు పొందారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయవాది హర్షిత, హైకోర్టు న్యాయవాదులు విజిత వర్మ, శ్రీనివాస్, కృష్ణమోహన్, శివ, భారతి, క్రాంతి తదితరులు పాల్గొని ఉచితంగా న్యాయ సలహాలు, సహాయం అందించారు.

ఈ సందర్భంగా హైకోర్టు న్యాయవాది విజిత వర్మ మాట్లాడుతూ...ప్రతి నెలా ఒక ఉచిత న్యాయ శిబిరం నిర్వహిస్తామని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన వారికి, న్యాయవాదులను నియమించుకునే స్థోమత లేని వారికి ఇటువంటి శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. వివేక్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ముత్యపాక శ్రీను మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన విజిత వర్మను అభినందించారు. వినోద్ గౌడ్, సుధ, భగవంత్ రెడ్డి, సతీష్, శ్రీకాంత్ జుకంటి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

శిబిరంలో లభించిన సేవలు: ఈ శిబిరంలో పౌర మరియు క్రిమినల్ న్యాయ సలహాలు, కుటుంబ వివాదాలు (వివాహ రద్దు, పోషణ, పిల్లల సంరక్షణ), ఆస్తి సమస్యలు, భూమి హక్కుల పరిశీలన, వృద్ధుల న్యాయ పరిరక్షణ, మహిళల హక్కులు, గృహ హింసపై సహాయం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చట్టాలపై అవగాహన కల్పించారు. అవసరమైన వారికి ఈ విషయాలపై ఉచితంగా వివరించారు.

## హెచ్‌సీఏ స్కామ్‌లో మరొకరు అరెస్ట్

**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి, జూలై 27:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ దేవరాజ్‌ను తెలంగాణ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం మహారాష్ట్రలోని పుణెలో దేవరాజును అరెస్ట్ చేశారు. అనంతరం అతడిని హైదరాబాద్ తీసుకువచ్చి.. మల్కాజ్‌గిరి కోర్టులో హాజరుపరిచారు. అయితే హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌పై కేసు నమోదైన.. దాదాపు 17 రోజుల అనంతరం సీఐడీ పోలీసులకు దేవరాజు చిక్కారు. ఈ 17 రోజుల్లో దాదాపు 7 రాష్ట్రాల్లో దేవరాజు పర్యటించినట్లు ఈ సందర్భంగా పోలీసులు గుర్తించారు. అయితే దేవరాజును గాలించేందుకు 6 ప్రత్యేక బృందాలను సీఐడీ అధికారులు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)లో కుంభకోణం వెలుగులోకి రాగానే.. ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ సమాచారంతో సీఐడీ నుంచి దేవరాజు తప్పించుకున్న విషయం విదితమే. దీంతో ఆయనను పట్టుకునేందుకు సీఐడీ బృందాలు.. ఈ 17 రోజుల్లో 7 రాష్ట్రాలు తిరిగాయి. చివరకు పుణెలో దేవరాజును అదుపులోకి తీసుకున్నారు. సీఐడీ అధికారులు దాదాపు 36 గంటల పాటు నిర్విరామంగా పని చేసి.. పుణెలో దేవరాజును అరెస్ట్ చేశారు. సీఐడీ నుంచి దేవరాజు తప్పించుకున్న తర్వాత.. హైదరాబాద్, భద్రాచలం, కాకినాడ, వైజాగ్, తిరుపతి, నెల్లూరు, చెన్నై, కాంచీపురం, బెంగళూరు, గోవా, పుణె, ఊటీ, యానాం తదితర ప్రదేశాల్లో దేవరాజు పర్యటించినట్లు సీఐడీ అధికారులు గుర్తించారు. ఇతర రాష్ట్రాల పోలీసుల సమన్వయంతో సీఐడీ అధికారులు దేవరాజును పట్టుకున్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) కుంభకోణంలో దేవరాజు ఏ2గా ఉన్న సంగతి తెలిసిందే.

ఇంతకీ ఏం జరిగిందంటే.. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)లో భారీగా అవకతవకలు జరిగినట్లు సీఐడీ పోలీసులు గుర్తించారు. అందులోభాగంగా హెచ్‌సీఐ అధ్యక్షుడితోపాటు మరో ఐదుగురిపై సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ క్రమంలో వారిని అరెస్ట్ చేశారు.

# ఎంపీ వద్దిరాజు జాతీయ ఓబీసీ పోస్టర్ల ఆవిష్కరణ







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 27:** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ పోస్టర్లు,కరపత్రాలను ఆవిష్కరించారు.ఎంపీ రవిచంద్ర బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆదివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, చిన్న శ్రీశైలం యాదవ్,బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఉప్పల వెంకటరమణ, హైకోర్టు సీరియస్ న్యాయవాది చెరుకూరి శేషగిరిరావు,మున్నూరుకాపు ప్రముఖుడు జైపాల్ రెడ్డి తదితరులతో కలిసి పోస్టర్లు , కరపత్రాలను ఆవిష్కరించారు.బీసీ రిజర్వేషన్స్ ఆరాధ్యుడు "బీపీ మండల్ డే"సందర్భంగా జాతీయ ఓబీసీ 10వ మహాసభ ఆగస్ట్ 7వతేదీన గోవాలోని సాంటక్రూజ్ వద్ద ఉన్న శ్యాంప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో జరుగుతుంది."ఛలో గోవా" పేరుతో నిర్వహిస్తున్న ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా ఎంపీ వద్దిరాజును సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, చిన్న శ్రీశైలం యాదవ్ తదితర ప్రముఖులు శాలువాతో సత్కరించి సాదరంగా ఆహ్వానించారు.పోస్టర్ల ఆవిష్కరణ సందర్భంగా "జై బీసీ జైజై బీసీ","వర్ధిల్లాలి వర్ధిల్లాలి బీసీ ఐక్యత వర్ధిల్లాలి","సాధిద్దాం సాధిద్దాం రాజ్యాధికారం సాధిద్దాం"అంటూ నినదించారు.

# తార్నాక చింతల్ బస్తీలో 113 వారం జ్ఞానమాల



**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, జూలై 27:** తార్నాక చింతల్ బస్తీలో గల నవభారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత దేశంలో ప్రజల తరరాతను మార్చినటువంటి మహానీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి 113 వారం జ్ఞాన పూలమాల వేయడం జరిగింది. యొక్క కార్యక్రమంలో పాల్గొన్న పెద్దలు ఎం రాజయ్య టీ లక్ష్మణ్ ఎండి అఫ్సర్ వై వి మల్లేష్టీ లక్ష్మణ్ గూడ నర్సింగ్ రావు ఎల్ భాస్కర్, టీ నర్సింగరావు లు పాల్గొని యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

# ఆసుపత్రిలో నరసింహచారిని పరామర్శించిన బీజేపీ నేత వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 27:** బాలానగర్‌కు చెందిన బీజేపీ స్వయంసేవకుడు తల్లోజీ నరసింహ చారి నిన్న రాత్రి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. తక్షణం కుటుంబ సభ్యులు ఆయనను కూకట్‌పల్లి ఒమ్ని హాస్పిటల్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు శనివారం హాస్పిటల్‌కి చేరుకుని నరసింహ చారిని పరామర్శించారు. అనంతరం వైద్యులను కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్శనలో శ్రీనివాస్ గౌడ్, సంతోష్ గుప్తా, శేఖర్ రావు, ఫణీంద్ర శర్మ తదితరులు పాల్గొన్నారు.

# డా"కత్తి పద్మ రావు పుట్టినరోజు సందర్భంగా ఛలో పొన్నూరు కార్యక్రమం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 27:** ఛలో పొన్నూరు,గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ లో మహాకవి, అభినవ అంబేద్కర్ డా"కత్తి పద్మ రావు పుట్టినరోజు సందర్భంగా ఛలో పొన్నూరు కార్యక్రమం ఉస్మానియా విద్యార్థులు కత్తి పద్మారావు ఆశీస్సులు తీసుకోని కీ జన్మదిన శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ప్రస్థానం నేటి యువతకు ఆదర్శం... తో కలిసి స్టేజి షేర్ చేసుకోవడం, అదే విధంగా చేతుల మీదగా పూలమాల లతో సత్తరించపడడం అదృష్టం గా భవిస్తూ.... జై భీమ్ వర్ధిల్లాలి కత్తి పద్మ రావు ఆలోచన విధనాలు ఛలో పొన్నూరు కార్యక్రమం విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చిన విద్యార్థి నాయకులు ఏనుపోతుల అరుణ్ నంద ,ప్రవీణ్ యన్నమళ్ళ , రేణు కార్తీక్ , , ఈ కార్యక్రమం లో సంతోష్ లకమల్ల గిరి ,రాజు గారు,శివ గారు,అల్లే పవన్, నర్సింహా ,శ్రీను నాయణపేట, సాయి రామ్ శ్రీధర్,కృష్ణ ఉదయ్,హర్షవర్ధన్,దేవరాజు,శివ జశ్వంత్ పలువురు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు

# రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 27:** ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "గత ప్రభుత్వ పదవీకాలంలో పేదల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల వారు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేదల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుంది. ఇందులో భాగంగా ఇప్పటివరకు 5,28,153 రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఇంత భారీ స్థాయిలో పేదలకి మద్దతుగా రేషన్ కార్డులు అందజేయడం గర్వంగా భావిస్తున్నాను. భవిష్యత్తులో కూడా పేదల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తాం," అని పేర్కొన్నారు.

దేవరకొండ నియోజకవర్గ పర్యటనలో భాగంగా మంత్రి చింతపల్లి మండలంలోని సాయిబాబా ఆలయంలో స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా ఘన స్వాగతం పొందారు. ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందించారు. అలాగే దేవరకొండ మున్సిపాలిటీ అభివృద్ధి నిధుల ద్వారా రూ.1.35 కోట్లు వ్యయంతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పట్ల ఉన్న కట్టుబాటును ప్రస్తావిస్తూ ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రైతులకు 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతు భరోసా కింద నిధుల విడుదల, 3,500 ఇళ్లకు ఇందిరమ్మ పథకం మంజూరు, సబ్సిడీ బియ్యం పంపిణీ, ంటివి ఉదాహరణగా పేర్కొన్నారు. అలాగే, స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్ చేసిన అభ్యర్థన మేరకు ఎస్సీ ఎస్టీ కాలనీల్లో రోడ్లు, మౌలిక సదుపాయాల కల్పన విషయాన్ని సానుకూలంగా పరిగణించి త్వరలోనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి తో పాటు స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్ ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , మార్కెట్ కమిటీ చైర్మన్లు జమున మాధవ రెడ్డి, సంజీవ రెడ్డి , పిఎసిఎస్ చైర్మన్ కొండ శ్రీశైలం , జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డిఓ ఎమ్మార్వో ఎంపీడీవోలతోపాటు ఇతర ఉన్నతాధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# బాదం మొక్కలు నాటిన డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్



**ఎటపాక (భద్రాచలం) జూలై 27 నవభూమి ప్రతినిధి:** ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామపంచాయతీ పరిధిలో ఎంపీటీసీ.సర్పంచ్ సహకారంతో పురుషోత్తపట్నం రహదారి ఇరువైపులా 50 బాదం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మొక్కలు పెంచడం వలన సకాలంలో వర్షాలు పడతాయి, మొక్కలు కార్బన్ డయాక్సైడ్ తీసుకొని తిరిగి ప్రాణవాయువుని ఇస్తాయి మనకి, అంతేకాకుండా పక్షులకు మరియు ఉడతలకు ఆహారముగా బాదం కాయలు మీద వుండే తొక్కు, మరియు మండు వేసవిలో కూడా మనకి ఆహ్లాదమైన చల్లని వాతావరణాన్ని కలగజేస్తాయి అని తెలిపారు. ఎక్కువ కాలం బ్రతికి తక్కువ నీటి వసతులలో బ్రతుకుతుంది కాబట్టీ ఈ మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, పురుషోత్తపట్నం సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ, గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ రవ్వ సుబ్బయ్య, మహంతి వెంకట కృష్ణాజి, డివి శంకర్రావు, వాసవి ఐ కేర్ రవితేజ, సునీల్, శ్యామ్, భోగాల వీరారెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.